RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:45 MONDAY,JULY 13,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :45 సోమవారం, జూలై 13, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# వచ్చేస్తోంది బుల్లెట్ ట్రైన్

## హైదరాబాద్‌కు 3 కొత్త కారిడార్లు

- 2027 ఆగస్టు 15 నుంచి దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్
- సూరత్-బిలిమోరా మార్గంలో మొదటి సర్వీస్ ప్రారంభం
- హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లు
- ముంబై-అహ్మదాబాద్ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి
- తెలంగాణలో పలు రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ

**తెలంగాణ పత్రిక :** భారతదేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ సేవలు 2027 ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మిగతా2లో




## హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు మరింత తీవ్రం



-మరోసారి భగ్గుమన్న పశ్చిమాసియా -అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు -జోర్డాన్, ఖతార్, ఒమన్‌లోని యూఎస్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు -హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్టు ప్రకటన -తమపై దాడులు పునరావృతమైతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక

**తెలంగాణ పత్రిక :** ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమయ్యాయి.నౌకలపై దాడులు,జలమార్గాన్ని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన నేపథ్యంలో అమెరికా ఇరాన్‌పై మరోసారి వైమానిక దాడులు చేపట్టింది. మిగతా2లో




## రామమందిర ట్రస్ట్‌లో కొత్త అధ్యాయం..

**CEO నియామకం, కమిటీల పునర్వ్యవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అయోధ్య శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో జూలై 22న కీలక సమావేశం జరగనుంది. కొత్త జజుూ, ప్రధాన కార్యదర్శి నియామకంతో పాటు కమిటీల పునర్వ్యవస్థీకరణ, విరాళాల భద్రతకు కొత్త నిబంధనలు, సిట్ నివేదికపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలోని శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో పరిపాలనా పరంగా కీలకమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇటీవల ఆలయ విరాళాల లెక్కింపులో జరిగిన 2లో

## గిరిజన విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలి..

**ముఖ్యమంత్రిని కలిసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..**

**తెలంగాణ ట్రైబల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధుల వినతి..**



**తెలంగాణ పత్రిక :** హైదరాబాద్: రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థల్లో స్కౌటింగ్ అండ్ గైడింగ్ కార్యక్రమాలను మరింత విస్తరించి, గిరిజన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించేలా ప్రత్యేక నిధులు కేటాయించాలని అశ్వారావుపేట శాసనస భ్యులు గౌరవ శ్రీ జారె ఆదినారాయణ ఆధ్వర్య ంలో తెలంగాణ ట్రైబల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు మిగతా2లో

## వాన దేవుడా కరుణించు తెలంగాణ పల్లెల్లో కప్ప తల్లి ఆటలు ప్రత్యేకమైన పూజలు

. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులకు పైగా గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వానలు పడకపోవడంతో తెలంగాణవ్యాప్తంగా రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది.


10



## సీఎం రేవంత్‌లో సైకో కనిపిస్తున్నారు...!

- నీటి సమస్యలపై దృష్టి పెట్టాలి..ప్రతిపక్షాలపై కాదు
- బీఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

**తెలంగాణ పత్రిక :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి,వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, సీఎం మాటలు వింటుంటే ఆయనలో "సైకో" లక్షణాలు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మిగతా2లో



## ప్రజల పాపం తగిలి కేసీఆర్ ఫాంహౌస్ పాలయ్యారు


**తెలంగాణ పత్రిక :** మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆలేరు, భువనగిరి ప్రజల పాపం తగిలే కేసీఆర్ కాలు విరిగి ఫాంహౌస్ పాలయ్యారని విమర్శించారు. బస్వాపూర్, గందమల్లను త్వరలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణను మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే.. కేసీఆర్ రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ఆదివారం యాదాద్రి జిల్లాలోని వంగపల్లిలో హ్యామ్ ప్యాకేజీ-1లో భాగంగా రూ. 339.59 కోట్లతో నిర్మించే 109.30 కిలోమీటర్లతో కూడిన 7 రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డిమిగతా2లో

## కాళేశ్వరం అవినీతిపై చర్యలు ఎక్కడ...?




**సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక :** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు.ఆదివారం ప్రముఖ మీడియా ఛానల్ తో ఆయన మాట్లాడుతూ..కేసీఆర్ కుటుంబ సభ్యులతో రేవంత్ రెడ్డికి రహస్య సంబంధాలు ఉన్నాయన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబం నుంచి లక్ష కోట్ల రూపాయలు వసూలు చేస్తామని చెప్పారని,ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలు,మిగతా2లో



## కేంద్ర ఎన్నికల సంఘానికి కల్వకుంట్ల కవిత కీలక లేఖ..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**తెలంగాణ రక్షణ సేన పార్టీ రిజిస్ట్రేషన్‌ను తక్షణమే ఆమోదించి గుర్తింపు ఇవ్వాలని పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈసీకి సుదీర్ఘ లేఖ పంపిన వారు, తమ పార్టీపై వచ్చిన వెయ్యి అభ్యంతరాల కాపీలను ముందుగా అందజేయాలని డిమాండ్ చేశారుతెలంగాణ రక్షణ సేన పార్టీ రిజిస్ట్రేషన్‌ను తక్షణమే ఆమోదించి, గుర్తింపు ఇవ్వాలని పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మిగతా2లో

## షాబాద్ ఆరు హత్యల కేసు..కిరాతకుడు రాజ్‌కుమార్ ఆచూకీపై వీడని సస్పెన్స్!


2

- షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన నిందితుడు రాజ్‌కుమార్ పరారీ
- ఆత్మహత్య చేసుకోలేదని, రైలెక్కి పారిపోయాడని నిర్ధారించిన పోలీసులు
- నిందితుడి కోసం 10 ప్రత్యేక బృందాలతో ముమ్మర గాలింపు
- ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించినందుకు షాబాద్ ఎస్సై సస్పెన్షన్

# గిరిజన విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలి..

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వ్యక్తిత్వ వికాసం కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం అత్యంత సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు పుస్తక విద్యతో పాటు జీవితంలో అవసరమైన అనేక విలువలను అలవర్చుకుంటారని వివరించారు. రాష్ట్రంలోని అనేక గిరిజన సంక్షేమ పాఠశాలల్లో స్కౌటింగ్ అండ్ గైడింగ్ కార్యక్రమాలు పరిమిత స్థాయిలో మాత్రమే కొనసాగుతున్నాయని, తగిన ఆర్థిక వనరులు, శిక్షణా సామగ్రి, యూనిఫారాలు, క్యాంపింగ్ పరికరాలు, శిక్షకుల కొరత కారణంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందడం లేదని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక నిధులు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలను బలోపేతం చేయాలని కోరింది.స్కౌటింగ్ అండ్ గైడింగ్ ద్వారా విద్యార్థుల్లో సమయపాలన, క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, నాయకత్వ నైపుణ్యాలు, సామాజిక బాధ్యత, సేవా దృక్పథం, విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో పాల్గొనే సామర్థ్యం, ప్రకృతి పరిరక్షణ పట్ల అవగాహన వంటి అనేక సానుకూల లక్షణాలు పెంపొందుతాయని ఎమ్మెల్యే వివరించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి శిక్షణా శిబిరాల్లో పాల్గొనే అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రతి గిరిజన సంక్షేమ పాఠశాలలో శిక్షణ పొందిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లను నియమించి, విద్యార్థులకు నిరంతర శిక్షణ అందించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు వివిధ శిక్షణా శిబిరాలు, సాహస యాత్రలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే గిరిజన విద్యార్థుల ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, రాజ్యాంగ విలువలు, సామాజిక చైతన్యం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, రక్తదానం, విపత్తుల నిర్వహణ, ప్రథమ చికిత్స వంటి అంశాలపై అవగాహన పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం విశేష పాత్ర పోషిస్తోందని ప్రతినిధులు వివరించారు. ఆధునిక సమాజంలో విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు జీవన నైపుణ్యాలను కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఈ ఉద్యమం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను మరింత బలోపేతం చేసే దిశగా స్కౌటింగ్ అండ్ గైడింగ్ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో గిరిజన యువత సమాజానికి ఆదర్శంగా నిలిచే నాయకులుగా ఎదగాలంటే ఇలాంటి వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో తెలంగాణ ట్రైబల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర అధ్యక్షుడు బి. గోపాలరావు, టి. నరేందర్, పీవీఎస్ ప్రసాద్, శ్రీమతి టి. లక్ష్మి, శ్రీమతి కె. కన్నమ్మ పాల్గొన్నారు.

# వచ్చేస్తోంది బుల్లెట్ ట్రైన్.. హైదరాబాద్‌కు 3 కొత్త కారిడార్లు..

భారతదేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ సేవలు 2027 ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ముంబై–అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ (ఎంఏహెచ్ఎస్ఆర్) కారిడార్‌లో భాగంగా సూరత్–బిలిమోరా మధ్య తొలి సర్వీసును నడపనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ మార్గం దేశంలోనే మొట్టమొదటి హై-స్పీడ్ రైలు మార్గంగా నిలవనుంది. 508 కిలోమీటర్ల పొడవైన ముంబై–అహ్మదాబాద్ కారిడార్‌ను దశలవారీగా ప్రారంభిస్తారు. సూరత్–బిలిమోరా సెక్షన్ ప్రారంభమైన తర్వాత, మిగిలిన మార్గాలైన వాపి–సూరత్, వాపి–అహ్మదాబాద్, అహ్మదాబాద్–థానే, చివరగా పూర్తిస్థాయిలో అహ్మదాబాద్–ముంబై మార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పనులు ఇప్పటికే దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునేందుకు నిర్మాణం శరవేగంగా జరుగుతోందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు రెండు ఆర్థిక రాజధానుల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా, కారిడార్ వెంబడి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా దేశంలో హై-స్పీడ్ రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించే ప్రణాళికలను కూడా వైష్ణవ్ వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. పుణె–హైదరాబాద్, హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు మార్గాలు ఇందులో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు దక్షిణాది రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని పెంచుతాయి. వీటితో పాటు హైదరాబాద్–ముంబై మధ్య కూడా మరో హై-స్పీడ్ రైలు మార్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ నగరానికి మూడు హై-స్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్లను కేటాయించారు. ఇవి నగరం రూపురేఖలను పూర్తిగా మారుస్తాయి" అని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ నెట్‌వర్క్ తెలంగాణలోని అనేక జిల్లాల మీదుగా ప్రయాణిస్తూ, రాష్ట్రంలో కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని తెలిపారు. ఇదే సమయంలో 'నవ్-నిర్మాణ్' కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 261 రైల్వే స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో సికింద్రాబాద్, బేగంపేట్, హైటెక్ సిటీ వంటి కీలక స్టేషన్లను ఈ పథకం కింద ఆధునికీకరిస్తున్నట్లు ఆయన వివరించారు.

# షాబాద్ ఆరు హత్యల కేసు.. కిరాతకుడు రాజ్‌కుమార్ ఆచూకీపై వీడని సస్పెన్స్

రంగారెడ్డి జిల్లా షాబాద్‌ను ఉలిక్కిపడేలా చేసిన ఆరుగురి వరుస హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. అతను ఆత్మహత్య చేసుకుని ఉంటాడన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ, పక్కా ప్రణాళికతోనే రైలెక్కి పారిపోయాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. నిందితుడిని పట్టుకునేందుకు సుమారు 10 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి, గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఘోర హత్యాకాండకు పాల్పడిన తర్వాత రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి చనిపోతానని చెప్పడంతో అతను ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని మొదట భావించారు. అయితే, నందిగామ సమీపంలో నిందితుడి కారును, మొబైల్ సిగ్నల్‌ను పోలీసులు గుర్తించారు. అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా, అతను కారును వదిలేసి నందిగామ రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు స్పష్టమైంది. దీంతో రైల్వే స్టేషన్‌లోని దృశ్యాలను విశ్లేషిస్తున్న పోలీసులు, అతను ఆత్మహత్య చేసుకోలేదని, తప్పించుకునేందుకే రైలు మార్గాన్ని ఎంచుకున్నాడని తేల్చారు.

**పోలీసుల నిర్లక్ష్యమే కొంపముంచిందా?**

ఈ దారుణానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని బాధితుల కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. గతంలో ఓ మైనర్ బాలికను వేధించిన కేసులో పోక్సో చట్టం కింద అరెస్టయిన రాజ్‌కుమార్, జైలు నుంచి విడుదలయ్యాక కక్ష పెంచుకున్నాడు. 'మీ అంతు చూస్తా' అంటూ బాధితుల కుటుంబాన్ని బెదిరించాడు. ఈ విషయంపై వారు స్థానిక పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కన్నీరుమున్నీరవుతున్నారు. "అతడే భయపడుతున్నాడు. మీరేం కంగారు పడొద్దు" అని కేసు దర్యాప్తు అధికారి అయిన ఎస్సై రమేశ్ తేలిగ్గా తీసిపారేసినట్లు బాధితులు వాపోతున్నారు. వారి ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించని కారణంగానే శనివారం ఈ ఘోరం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితుడు మొదట బాలిక, ఆమె తల్లి, నానమ్మను దారుణంగా నరికి చంపి, ఆ తర్వాత తన భార్య, ఇద్దరు పిల్లలను కూడా హతమార్చాడు. ఈ ఆరోపణల నేపథ్యంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు షాబాద్ ఎస్సై రమేశ్‌ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నిందితుడు ఏ రైలు ఎక్కాడు, ఎక్కడికి పారిపోయాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# కాళేశ్వరం అవినీతిపై చర్యలు ఎక్కడ...?

అని నిలదీశారు.బీజేపీ ఎంపీలు, ప్రజాప్రతినిధులను విమర్శించే ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు.

**సింగరేణి భరోసా యాత్ర**

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోమవారం నుంచి రెండు రోజుల పాటు 'సింగరేణి భరోసా యాత్ర' నిర్వహిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు.ఈ యాత్రలో బీజేపీకి చెందిన ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ పాల్గొంటారని తెలిపారు.కాచిగూడ డివిజన్‌లో నిర్వహించిన పాదయాత్ర అనంతరం కిషన్ రెడ్డి..పలు కీలక విషయాలు వెల్లడించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రతి శనివారం,ఆదివారం బస్తీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కూడా పాల్గొంటున్నారని చెప్పారు. అంబర్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో బస్తీలను సందర్శించిన సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు.వర్షాకాలం ప్రారంభమైన తర్వాత అనేక రహదారులు దెబ్బతిన్నాయని, వీధిలైట్లు పనిచేయక బస్తీలు చీకట్లో మగ్గుతున్నాయని చెప్పారు. అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినా లైట్ల మరమ్మతులు,మార్పిడి పనుల్లో జాప్యం జరుగుతోందని విమర్శించారు.తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని ఆయన పేర్కొన్నారు.వర్షాకాలం వచ్చినప్పటికీ వేసవిలో ఉన్నట్లుగానే చివరి బస్తీలు,ఇళ్ల వరకు తాగునీరు అందడం లేదని, దీనిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు.జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల నిర్మాణం,పెన్షన్ల మంజూరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా కాలమైనా అర్హులకు పెన్షన్లు అందడం లేదని ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు.ఎన్నిసార్లు దరఖాస్తులు చేసినా ప్రయోజనం లేకపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపైనా ఆయన ప్రశ్నలు సంధించారు.మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, నిరుద్యోగ యువతకు రూ. 4,000 భృతి,యువతులకు స్కూటీలు, వివాహ సమయంలో తులం బంగారం వంటి హామీలను ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు.హైదరాబాద్ అభివృద్ధిపై కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని కిషన్ రెడ్డి విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హైటెక్ సిటీ అభివృద్ధికే పరిమితమైందని ఆరోపించారు. సికింద్రాబాద్, అంబర్‌పేట్, సనత్‌నగర్, గౌలిగూడ, ఓల్డ్ సిటీ, ఖైరతాబాద్ వంటి ప్రాంతాల్లోని పేద,మధ్యతరగతి ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,అధికారులు వెంటనే స్పందించి ప్రజలసమస్యలు పరిష్కరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు.

# రామమందిర ట్రస్ట్‌లో కొత్త అధ్యాయం.. CEO నియామకం, కమిటీల పునర్వ్యవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్

అయోధ్య శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో జూలై 22న కీలక సమావేశం జరగనుంది. కొత్త జజూూ, ప్రధాన కార్యదర్శి నియామకంతో పాటు కమిటీల పునర్వ్యవస్థీకరణ, విరాళాల భద్రతకు కొత్త నిబంధనలు, సిట్ నివేదికపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలోని శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో పరిపాలనా పరంగా కీలకమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇటీవల ఆలయ విరాళాల లెక్కింపులో జరిగిన చోరీ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో, ట్రస్ట్ తన వ్యవస్థను మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మార్చేందుకు కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగా జూలై 22వ తేదీన ఒక అత్యవసర, కీలక సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ భేటీలో కమిటీల పునర్వ్యవస్థీకరణతో పాటు కొత్త ప్రధాన కార్యదర్శి, సీఈఓ (జజూూ) నియామకాలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ట్రస్ట్ తాత్కాలిక జనరల్ సెక్రటరీ డాక్టర్ కృష్ణ మోహన్ ఇప్పటికే ట్రస్టీలందరికీ ఈ సమావేశానికి సంబంధించిన అధికారిక నోటీసులను పంపారు. జూలై 22న మధ్యాహ్నం 3:00 గంటలకు ప్రత్యేక సమావేశం, ఆ తర్వాత సాయంత్రం 4:00 గంటలకు మణి రామ్ దాస్ కంటోన్మెంట్‌లో ప్రధాన సమావేశం జరగనుంది.కమిటీల పూర్తి ప్రక్షాళన ప్రస్తుతం ఉన్న కమిటీలన్నింటినీ రద్దు చేసి, నూతన పద్ధతిలో విధులను విభజించనున్నారు. ట్రస్ట్‌లో ఖాళీగా ఉన్న మూడు కీలక పదవులను భర్తీ చేయనున్నారు. విరాళాల వివాదం నేపథ్యంలో మాజీ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, ట్రస్టీ డాక్టర్ అనిల్ మిశ్రాలు తమ పదవులకు రాజీనామా చేయడంతో రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. రాజా బిమలేంద్ర మోహన్ ప్రతాప్ మిశ్రా మరణంతో మరో ట్రస్టీ పదవి ఖాళీగా ఉంది. ఈ మూడు స్థానాలకు కొత్త సభ్యులను ఎన్నుకోవడంతో పాటు, తాత్కాలికంగా బాధ్యతలు చూస్తున్న డాక్టర్ కృష్ణ మోహన్‌ను శాశ్వత ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉంది. అలాగే, ఆలయ రోజువారీ పరిపాలనను ప్రొఫెషనల్‌గా నిర్వహించడానికి ట్రస్ట్ చరిత్రలోనే తొలిసారిగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజూూ)ను కూడా నియమించబోతున్నారు. జూలై 18 వరకు అర్హులైన అభ్యర్థులు సీఈఓ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం ముఖాముఖి ఇంటర్వ్యూ ద్వారా సీఈఓ ఎంపిక చేసి జూలై 22 న కమిటి సమావేశం సందర్భంగా సీఈఓ ను ప్రకటించే అవకాశం ఉంది.

**విరాళాల భద్రతకు కొత్త నిబంధనలు**

ఆలయ హుండీ కానుకల లెక్కింపు ప్రక్రియలో పర్యవేక్షణ లోపాలు ఉన్నట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రాథమిక విచారణలో గుర్తించడంతో భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఉండేందుకు వివిధ ప్రముఖ బ్యాంకులతో సంప్రదింపులు జరిపి, ఒక కొత్త ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని (ూశూ) తీసుకురానున్నారు. కొత్తగా నోట్ల లెక్కింపు సిబ్బందిని నియమించడం, నిఘా పెంచడం, భద్రతను మరింత కఠినతరం చేయడంపై ఈ సమావేశంలో చర్చిస్తారు.

**సిట్ తుది నివేదికపై చర్చించే అవకాశం!**

విరాళాల చోరీ కేసును విచారిస్తున్న సిట్ (ూఌ) తన తుది నివేదికను జూలై 22 లోపు ట్రస్ట్‌కు సమర్పించే అవకాశం ఉంది. ఒకవేళ నిర్ణీత సమయానికి నివేదిక అందితే, ఆ రిపోర్ట్ ఆధారంగా తదుపరి ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే అంశంపై ట్రస్ట్ సభ్యులు చర్చించనున్నారు. మొత్తానికి జూలై 22న జరగబోయే ఈ భేటీ అయోధ్య రామమందిర భవిష్యత్తు పరిపాలనా విధానాన్ని మార్చే కీలక మలుపు కానుంది.

## హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు మరింత తీవ్రం

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమయ్యాయి.నౌకలపై దాడులు,జలమార్గాన్ని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన నేపథ్యంలో అమెరికా ఇరాన్‌పై మరోసారి వైమానిక దాడులు చేపట్టింది.ఈ వారంలో అమెరికా చేపట్టిన మూడో విడత దాడులు ఇవేనని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంటకామ్) వెల్లడించింది.ఇరాన్ ప్రభుత్వ మీడియా కథనాల ప్రకారం,ఖేష్మ్ ద్వీపం,బందర్ అబ్బాస్,సిరిక్ ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవించాయి.ఈ దాడుల్లో తీర ప్రాంతాలకు సంబంధించిన కొన్ని సైనిక,భద్రతా లక్ష్యాలను అమెరికా లక్ష్యంగా చేసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అమెరికా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం,హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకల భద్రతకు ముప్పు కలిగించే ఇరాన్ సామర్థ్యాన్ని బలహీనపర్చడమే ఈ దాడుల ఉద్దేశమని పేర్కొన్నాయి.మరోవైపు, కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికానే ఉల్లంఘించిందని ఇరాన్ ఆరోపిస్తోంది.ఇరు దేశాలు ఒకరిపై ఒకరు ఒప్పంద ఉల్లంఘన ఆరోపణలు చేసుకుంటుండటంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు,సహజవాయువు రవాణాలో కీలక మార్గం కావడంతో అక్కడ నెలకొన్న పరిస్థితులు అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.గల్ఫ్ దేశాల్లో భద్రతా ఆందోళనలు కూడా పెరుగుతున్నాయి.పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నప్పటికీ,తాజా దాడులతో మధ్యప్రాచ్యంలో మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొనే ప్రమాదం ఉందని అంతర్జాతీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## సీఎం రేవంత్‌లో సైకో కనిపిస్తున్నారు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి,వ్యాఖ్యలపై మాజీ మంత్రి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు.ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన,సీఎం మాటలు వింటుంటే ఆయనలో "సైకో" లక్షణాలు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు.రైతులకు సాగునీరు అందించాలని కోరితే, ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని హరీశ్‌రావ ఆరోపించారు. సీఎం భాష శాడిస్ట్‌లా ఉందని, ఆయనలో శాడిజం,బూతులు,అబద్ధాలు కనిపిస్తున్నా యని విమర్శించా రు. అబద్ధాలు, బూతుల్లో సీఎం రేవంత్‌తో తాము పోటీ పడలేమని పేర్కొన్న హరీశ్‌రావు, "మేం నీళ్లు పారించాలని కోరితే..ఆయన రక్తం పారిస్తామని మాట్లాడుతున్నారు. హిట్లర్ తనకు ఆదర్శమని చెప్పుకున్న రేవంత్‌రెడ్డి అదే తరహాలో మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిలో తీవ్ర నిరాశ, అసహనం కనిపిస్తోంది" అని అన్నారు.కృష్ణా,గోదావరి జలాల విషయంలో ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రతిపక్షాలపై చూపుతున్న శ్రద్ధను రైతుల పంటలపై కూడా చూపించాలని సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలను కూడా హరీశ్‌రావు తప్పుబట్టారు. ముఖ్యమంత్రిగా 31 నెలలు పూర్తయినా కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్‌రెడ్డికి పూర్తి అవగాహన లేదని అన్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు తమ ప్రభుత్వం హయాంలోనే పూర్తయిందని,ప్రస్తుతంవిమర్శ అక్కడ కేవలం 8 టీఎంసీల నీరు మాత్రమే ఉందని తెలిపారు. హైదరాబాద్ తాగునీటి అవసరాలు కూడా ఎల్లంపల్లి ద్వారానే తీర్చాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వాస్తవాలను చెబుతున్న వారిని జైలుకు పంపుతామని బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని హరీశ్‌రావు విమర్శించారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వ్యవహరించాలని ఆయన కోరారు.

## ప్రజల పాపం తగిలి కేసీఆర్ ఫాంహౌస్ పాలయ్యారు

యాదాద్రి జిల్లాలోని వంగపల్లిలో హ్యామ్ ప్యాకేజీ–1లో భాగంగా రూ. 339.59 కోట్లతో నిర్మించే 109.30 కిలోమీటర్లతో కూడిన 7 రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. తాను ఎంపీగా పోటీ చేస్తే సొంత డబ్బులతో ఆలేరు ప్రజలు గెలిపించారని తెలిపారు. ఎంపీగా ఉన్నప్పుడు కొట్లాడి వంగపల్లి అండర్ పాస్ మంజూరు చేయించినట్లు వెల్లడించారు. పాలసంఘం చైర్మన్‌గా ఉన్నప్పుడు బీర్ల ఐలయ్య ఎలా ఉన్నారో, ఎమ్మెల్యేగా అయిన తర్వాత కూడా అలానే ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి ప్రశంసించారు. బీర్ల ఐలయ్యను మళ్లీ గెలిపిస్తే మంత్రిని చేస్తామని మాటిచ్చారు. రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ తాము నెరవేరుస్తున్నామని స్పష్టం చేశారు. ఆలస్యమైనా అన్నింటినీ అమలు చేస్తున్నామని తెలిపారు. పదవుల కోసం నేతలు కొట్లాడుకోవద్దని సూచించారు. ఆలేరు, భువనగిరి ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. పేదోళ్లకు నాణ్యమైన విద్యను అందించడానికి నల్గొండలో ఏసీ కండీషన్‌తో స్కూల్ కట్టించానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘానికి కల్వకుంట్ల కవిత కీలక లేఖ..

గుర్తింపు ఇవ్వాలని పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి సుదీర్ఘ లేఖ ద్వారా రిప్లయ్ ఇచ్చారు. దేశంలో ఒకే రకమైన పేర్లతో వందలాది పార్టీలు ఉన్నప్పుడు.. తమ పార్టీ విషయంలోనే అభ్యంతరాలు వ్యక్తం చేయడం సరికాదన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 లోని సెక్షన్ 29ూ కింద ప్రతిపాదిత తెలంగాణ రక్షణ సేన పార్టీ గుర్తింపు దరఖాస్తును ఆమోదించి, నిష్పాక్షికమైన ఉత్తర్వులు జారీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని విజ్ఞప్తి చేశారు.మాపై వచ్చిన ఆ 1,000 అభ్యంతరాల కాపీలు ఇవ్వండి!

తమ పార్టీ రిజిస్ట్రేషన్‌పై సుమారు వెయ్యి అభ్యంతరాలు వచ్చాయని జూన్ 23న ఎన్నికల సంఘం లేఖ రాసిందని, అయితే వాటిలో ఒక్క కాపీని కూడా ఇంతవరకు తమకు పంపలేదని ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ పేర్కొన్నారు. అసలు అభ్యంతరాలు ఎవరు వ్యక్తం చేశారు? అందులో ఏముందో మాకు తెలియకుండా మేము సమాధానం ఎలా చెప్పగలం? తెలంగాణలో మూడున్నర కోట్ల జనాభా ఉంటే కేవలం 1,000 అభ్యంతరాలను చూపించి రిజిస్ట్రేషన్ ఆపడం హేతుబద్ధం కాదన్నారు.. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈసీ ముందు వ్యక్తిగత విచారణకు హాజరయ్యే ముందే మాకు ఆ అభ్యంతరాల కాపీలన్నీ అందజేయాలని లేఖలో డిమాండ్ చేశారు.

**పేరు మార్చమంటే తీవ్ర నష్టం**

ఈ ఏడాది ఏప్రిల్ 28న కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రక్షణ సేన అనే పేరును కేటాయిస్తూ తమకు అధికారికంగా లేఖ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈసీ ఆమోదాన్ని నమ్ముకుని ఇప్పటికే తెలంగాణవ్యాప్తంగా 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి, సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఇప్పుడు అకస్మాత్తుగా పేరు మార్చుకోవాలని చెబితే పార్టీకి తీవ్ర నష్టం, అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల పేర్ల పోలికలను నిర్ధారించేటప్పుడు పూర్తి పేరును సమగ్ర రూపంగా చూడాలి తప్ప.. అందులోని విడి పదాలను ముక్కలు చేసి చూడకూడదని ఈసీకి సూచించారు. ఈసీ ప్రస్తావిస్తున్న తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రాటిక్), తెలంగాణ రాజ్య సమితి అనేవి వేర్వేరు ఉచ్చారణ, వేర్వేరు నాయకత్వం కలిగిన పార్టీలని.. వాటితో తమ తెలంగాణ రక్షణ సేనకు ఎలాంటి పోలిక లేదని స్పష్టం చేశా

# ఓటరు జాబితా వివరాలను వేగవంతం చేయాలి

**– ముధోల్ తహసిల్దార్ శ్రీలత**

ముధోల్: 12జూలై(తెలంగాణ పత్రిక)

ఓటరు జాబితా ప్రత్యేక సవరణను వేగవంతం చేయాలని ముధోల్ తహసిల్దార్ శ్రీలత అధికారులకు, బిఎల్వోలకు సూచించారు. మండల కేంద్రంలోని జిఎం గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ ప్రత్యేక శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా శిబిరంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. దీంతో ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ, పరిశీలన, నమోదు ప్రక్రియను తహసీల్దార్ పరిశీలించి పలు సూచనలు అందజేసి మాట్లాడారు.



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ఫారాలను పూర్తిస్థాయిలో నింపి గడువులోగా అప్డేట్ చేయాలన్నారు. ఫారాల పరిశీలనలో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందేలా ప్రతి ఒక్కరు సమన్వ యంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో అన్వర్ అలీ, రెవెన్యూ సిబ్బంది, బీఎల్వోలు, జీపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**-కేంద్రీయ విద్యాలయం నాణ్యమైన విద్యకు చిరునామా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్**

జగిత్యాల, జూలై 12 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా కలిసి భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భూమి గతంలో రైతులకు చెందినదని భూమి కేటాయింపులో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతర కృషితో రాష్ట్ర ప్రభుత్వం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిందన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి కూడ మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కోరారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ 1983 లో కేవలం 20 కేంద్రీయ విద్యాలయాలతో ప్రారంభమైన వ్యవస్థ ప్రస్తుతం దేశ విదేశాలలో 1,289 కేంద్రీయ విద్యాలయాలకు విస్తరించిందన్నారు. ప్రస్తుతం 13,51,446 మంది విద్యార్థులు చదువుకుంటుండగా 42,661 మంది బోధనా ఐదు వేల మంది బోధనేతర సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. తెలంగాణకు మొత్తం 39 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా ప్రస్తుతం 37 పాఠశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు. రష్యా నేపాల్ ఇరాన్ వంటి దేశాల్లో కూడా





కేంద్రీయ విద్యాలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ జర్నలిస్టు అర్నబ్ గోస్వామి సినీనటి ఐశ్వర్య రాయ్ తదితర ప్రముఖులు కేంద్రీయ విద్యాలయాల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు. జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంచి స్థలంలో కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాలు కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్రీయ విద్యాలయానికి మరో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం జిల్లాకు గర్వకారణమన్నారు. కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ అరవింద్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో సైనిక్ స్కూల్‌ను కూడ మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూని వర్సిటీ వంటి విద్యా సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతో జాతీయ రహదారి సమీపంలోని అత్యంత విలువైన ఐదు ఎకరాల భూమిని కేటాయించిన రాష్ట్రం కేంద్ర విద్యాలయం జిల్లాకు శాశ్వత ఆస్తిగా నిలుస్తుందన్నారు. శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోనే కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా ఈ విద్యా సంస్థను తీసుకురావడానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. జగిత్యాల పరిసర ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కేంద్రీయ విద్యాలయం తదితర విద్యాసంస్థలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు కానున్నాయని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతు జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎంపీ అరవింద్ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి చలగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా మార్చిన సాయి రూప చారిటబుల్ ట్రస్ట్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 12, తెలంగాణ పత్రిక

సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం వేములవాడలో మాజీ కౌన్సిలర్ మారం కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా, అలాగే చిన్నారి గగన ( బివండి) పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాదం, వాటర్ బాటిల్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న నిరాశ్రయులు, అన్నార్తులు, యాచకులు మరియు అవసరమైన పలువురికి ప్రేమతో అన్నప్రసాదం అందజేసి మానవత్వాన్ని చాటారు. పుట్టినరోజు వేడుకలను కేవలం కుటుంబ సభ్యులతో మాత్రమే పరిమితం చేయకుండా, సమాజంలోని




నిరుపేదలతో ఆనందాన్ని పంచుకోవడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎద్దండి రాజు మాట్లాడుతూ, ప్రతి శుభ సందర్భాన్ని సేవా కార్యక్రమంగా మార్చుకోవడం ద్వారా సమాజానికి ఉపయోగపడేలా చేయాలనే ఉద్దేశంతో ట్రస్ట్ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు, కుటుంబ



సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దూలం భూమేష్ గౌడ్,నవీన్ పటేల్, మల్కాపురం ప్రశాంత్, హరి ప్రసాద్, నందగిరి సత్యం, మోత్కుపల్లి శ్రీనివాస్, నవీన్, వేముల సతీష్తో పాటు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 16 వరకు ఎస్ఐఆర్ ను డిజిటలైజేషన్ చేయాలి

**-తరోడలో ఎస్ఆర్ఐ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**

ముధోల్: 12జూలై(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలంలో ఈనెల 16వ తేదీ వరకు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేసి డిజిటలైజేషన్ చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులకు ఆదేశించారు. ఆదివారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలో ఎస్ఐఆర్ కు సంబంధించిన వివరాలను తహసిల్దార్ శ్రీలతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓటర్ జాబితాలో షిఫ్టింగ్, మరణించినవారు, వలస వెళ్లిన వారి ఓటర్లను విచారణ జరిపి తొలగిస్తున్నట్లు గుర్తించి ఆజాబితను ప్రత్యేకంగా తయారు చేయాలని సూచించారు. ఓటర్ జాబితను గ్రామాల్లో ఉన్న



ఆయా పార్టీల నాయకుల సమక్షంలో విడుదల చేసి, వారి సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ఎస్ఐఆర్ ను మరింత వేగవంతం చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, జీ పీవోలను ఇందుకు ఉపయోగించుకోవాలని తహసిల్దారును కలెక్టర్ ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యాలయానికి మొదటిసారిగా కలెక్టర్ రావడంతో సర్పంచ్ ఆరిపోద్దిన్ కలెక్టర్ ను మొక్కను అందించారు. గ్రామపంచాయతీ ఆవరణ పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా ఉండటంతో, సర్పంచ్ ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హనుమంతరావు,ఆర్ ఐ నారాయణరావు పటేల్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, బిఎల్వోలు రేష్మా, అర్షియాతబస్సం తదితరులు, పాల్గొన్నారు

## లాల్ మొహమ్మద్‌కు ఘన సన్మానం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 12, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ డిప్యూటీ చైర్మన్ లాల్ మొహమ్మద్ను రాజన్న సిరిసిల్ల జిల్లా యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి ఆదివారం ఆయన స్వగ్రామమైన గొల్లపల్లిలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శేఖర్ సేనాపతి మాట్లాడుతూ, సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, హక్కులు ఉల్లంఘింపబడిన బాధితులకు న్యాయం అందించేందుకు లాల్ మొహమ్మద్ హ్యూమన్ రైట్స్ వేదికగా విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో యువచైతన్య దీపం ఫౌండేషన్ కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి సామాజిక సేవలో ప్రత్యేక గుర్తింపు పొందిందని, అలాంటి సేవాభావం కలిగిన లాల్ మొహమ్మద్‌ను కలుసుకుని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఆయన సామాజిక సేవతో పాటు రాజకీయ రంగంలోనూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సిరిసిల్ల జిల్లా సెక్రటరీ బండి పరశురాములు, జిల్లా అధ్యక్షుడు ఉడుగుల సురేందర్, యువచైతన్య దీపం ఫౌండేషన్ కార్యవర్గ సభ్యుడు ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 12

జులై 13వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## శ్రీగాధలో శ్రీ పెద్దమ్మ--పెద్దిరాజుల ఆలయ నిర్మాణానికి భూమిపూజ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 12



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజుల కుల దైవం శ్రీ పెద్దమ్మ--పెద్దిరాజుల ఆలయ నిర్మాణానికి ఆదివారం రోజున భూమిపూజ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. భూమిపూజ కార్యక్రమం లో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు హాజరైనారు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ స్వంత గ్రామం లో పెద్దమ్మ గుడి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు,కృప తో పెద్దమ్మ గుడి నిర్మాణం తొందరగా పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు పర్శ హన్మాండ్లు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో శ్రీగాధ మాజీ ఎంపీటీసీ పర్శ స్నేహలత ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు పర్శ శ్రీనివాస్,మండల అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్,నాయకులు పర్శ రవి,పర్శ నారాయణ,పర్శ చంద్రయ్య,పర్శ మైసయ్య తదితరులు పాల్గొన్నారు,

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, అపూర్వ కలయిక



మునగాల – ప్రతినిధి, జూలై12 తెలంగాణ పత్రిక

మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999– 2000 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఘనంగా జరిగింది. సుమారు 26 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందం, ఆత్మీయతతో కళ్లలో ఆనందబాష్పాలు మెదిపించారు. 1999–2000 వ బ్యాచ్‌కు చెందిన మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను ఒక్కసారి తిరిగి స్మరించుకున్నారు. అప్పటి గురువులు, స్నేహితులు, తరగతి గదులు, ఆట స్థలాలు అన్నీ గుర్తుచేసుకుంటూ పాత రోజులను మళ్లీ జీవించినట్లయ్యింది. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, జీవితంలో ఎంత దూరం వెళ్లినా పాఠశాల అనుబంధం ఎప్పటికీ మరిచిపోలేనిదని పేర్కొన్నారు. తమను తీర్చిదిద్దిన గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ గురువులను సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ అపూర్వ కలయిక కార్యక్రమం పాఠశాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచేలా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు నిరంజన్ రెడ్డి, దాయనంద్, రామ్మోహన్ రావు, శంకరయ్య, రత్నాచారి, రంగారావు, అనంత రాములు, శ్రీనివాస్ రావు, విద్యార్థులు మాధవరావు, లక్ష్మి నారాయణ, దస్తగిరి, గణేష్, ఉపేందర్, నర్సింహ రావు,ఎం ఆర్ సి,పలువురు పూర్వ విద్యార్థి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు




ముధోల్:12జూలై(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ హయాంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి అన్నారు. ఆదివారం ముధోల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. దీంతో లబ్ధిదారులు లంబాడి శ్రీలత– సాయినాథ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులు,అష్ట సర్పంచ్ రావుల శ్రీనివాస్ ను లబ్ధిదారులు ఘనంగా శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. పేదింటి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగ శేఖర్, మాజీ ఎంపిటిసి లోలం మురళి, మిద్దె సురేష్, నవీన్, నర్సయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

–మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్



ముధోల్:12జూలై(తెలంగాణ పత్రిక)

ప్రజా ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ముధోల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణరావు పటేల్ అన్నారు. ఆదివారం బైంసా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిది చెక్కులను ఆయన చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకు న్న త్వరలోనే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజారోగ్యానికి పెద్దపీట వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముధోల్ మండలంలోని అష్ట గ్రామానికి చెందిన సర్గుల పోశెట్టి రూ.147000, ఎనుగందుల సుమలత నర్సయ్య రూ.50000, గైని వికాస్ రూ.46000 చెక్కులను అందజేశారు. దీంతో చెక్కులను అందించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కు అష్ట సర్పంచ్ రావుల లావణ్య– శ్రీనివాస్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పతంగి కిషన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, శంకర్, లోలం మురళి, నవీన్, సురేష్, మీనా జ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు రిపోర్టు ఇస్తూ పేదలను మోసం చేస్తున్న వైద్య పరీక్ష కేంద్రం








–చట్టపరమైన చర్యకు డిమాండ్ చేసిన గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ అమర్ సింగ్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 12

స్థానిక లక్ష్మీదేవి పల్లి లోని శ్రీనగర్ లో నిర్వహిస్తున్న శ్రీనగర్ సిటీ స్కాన్ పేరుతో ఉన్న ల్యాబ్ లో తప్పుడు రిపోర్టులు ఇస్తూ వేలలో రూపాయలు వసూలు చేస్తూ పేద ప్రజలను, నిరక్షరాస్యులను మానసిక ఆందోళనకు, ఆర్థిక నష్టానికి గురి చేస్తున్న సదరు సిటీ స్కాన్ పై చట్టపరమైన చర్య తీసుకుని పేద ప్రజలను రక్షించాల్సిందిగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ జిల్లా వైద్యాధికారులను కోరడం జరిగింది. మండలంలోని మారుమూల గిరిజన గ్రామం అయినా బాబుజి తండా కు చెందిన గుగులోతు మంగి అనే మహిళ కాళ్లు చేతులు నొప్పులు వస్తున్నాయని స్థానిక కొత్తగూడెంలోని డాక్టర్ను సంప్రదించగా సదరు డాక్టరు సిటీ స్కాన్ చేయించుకోవాల్సిందిగా సూచించడంతో శ్రీనగర్లోని సిటీ స్కానింగ్ వెళ్లి స్కాన్ తీయించుకొని రిపోర్టు తీసుకోవచ్చి డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్ లో సంప్రదించగా మెదడులో రక్తం గడ్డ కట్టిందని ఈ రిపోర్టులో వచ్చింది,తక్షణం కార్పొరేట్ హాస్పిటల్కు వెళ్లాల్సిందిగా రిఫర్ చేయడం జరిగింది.సదరు మహిళ కుటుంబ సభ్యులు ఆందోళనకు గురివై అప్పులు చేసి వెంటనే విజయవాడలోని కార్పొరేట్ హాస్పిటల్కు వెళ్లి వైద్య పరీక్షలు చేయించి కార్పొరేట్ వైద్యులకు సంప్రదించగా మీరు తీసుకువచ్చిన రిపోర్ట్ లో తప్పుడు సమాచారం ఉందని మీకు ఎటువంటి ఆందోళనకరమైన రోగం లేదని తేల్చి చెప్పడం జరిగింది. ఈ విషయమై స్థానిక సిటీ స్కాన్ నిర్వాహకులకు ప్రశ్నించగా మా రిపోర్టు సరియైనదే విజయవాడ డాక్టర్లు తప్పుడు సలహాలు ఇచ్చారు అని బుకాయిస్తూ మీ ఇష్టం వచ్చింది చేసుకోండి అని బెదిరింపులకు దిగడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గిరిజన సంఘం నాయకులు స్థానిక సిటీ స్కాన్ నిర్వాహకులను ప్రశ్నించగా వారికి కూడా అదేవిధంగా సమాధానం చెప్పడంతో రామకృష్ణ హాస్పిటల్ కి వె ళ్లి డాక్టర్ని సంప్రదించడానికి వెళ్లగా డాక్టర్ అందుబాటులో లేకపోవడం వలన వెనుతిరిగి వెళ్లడం జరిగింది,ఈ విషయమై జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేస్తామని తెలపడం జరిగింది. జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి, సదరు వైద్య పరీక్షా కేంద్రం పై చట్టపరమైన చర్యలు తీసుకొని నష్టపోయిన గిరిజన మహిళను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.

# మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్







–66 మంది రోగులకు పరీక్షలు కార్డియాలజీ, న్యూరో,
–గ్యాస్ట్రో తదితర విభాగాల్లో సేవలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 12

సింగరేణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం లో భాగముగా ఈ ఆదివారం నాడు మెడికోవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైద్రాబాద్ వారిచే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ మెడికల్ క్యాంప్ నందు కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులు సేవలు అందించారు. ఈ సందర్భంగా సిఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని సింగరేణి లో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశం తో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే మన సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని, ప్రతీ రెండవ ఆదివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించుకుంటున్నామని, కావున ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 66 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా రోగుల సంఖ్య కార్డియాలజీ : 32 న్యూరాలజీ:26గ్యాస్ట్రో ఎంట్రాలజీ :08 మొత్తం – 66 మంది అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు లో హెల్త్ ఆఫీసర్ డి లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## మా అనాథ వృద్ధాశ్రమంలో కేటీఆర్ తనయుడు హిమాన్ష బాబు జన్మదిన వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కేక్ కట్ చేయించి వారికి బ్రెడ్డు పండ్ల పంపిణీ చేసి వారితో కలిసి హిమాన్ష బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వృద్ధులు ఆశీర్వదిస్తూ హిమాన్ష బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో



బాగుండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, మాజీ మండల అధ్యక్షులు కలకుంట్ల బాల కిషన్ రావు, వార్డు సభ్యులు కరువారి శంకర్ , మాజీ ఎంపిటిసి చిట్టెంపెల్లి రాజు, యూత్ నాయకులు చిట్టెంపెల్లి బిక్షపతి పటేల్ ,దేశవేని శ్రీకాంత్ ,ఇరిగి సందీప్, మైనార్టీ నాయకులు ఎండి మక్బూల్ తదితరులు పాల్గొన్నారు

## రూ.1.30 కోట్లతో సర్దాపూర్ మార్కెట్ యార్డులో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

–రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 12, తెలంగాణ పత్రికం

రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులు పండించిన పంటలను భద్రంగా మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించేందుకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా





కల్పిస్తున్నామని చెప్పారు.సర్దాపూర్ మార్కెట్ యార్డులో నిర్మించనున్న ప్రహరీ గోడ పూర్తయితే యార్డు భద్రత మరింత బలోపేతం కావడంతో పాటు మార్కెట్ నిర్వహణ కూడా సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. రైతులు, వ్యాపారులు, హమాలీలకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షేమానికి అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వేలుమల స్వరూప తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసయ్య గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

–లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేసిన సర్పంచ్ శ్రీధర్


పాపన్నపేట, జూలై 12:(తెలంగాణ పత్రిక)


పేద ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిది తోడ్పాటునందిస్తుందని కుర్తివాడ గ్రామ సర్పంచ్ చెట్టు కింది శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి



సహాయ నిధి నుంచి చెక్కులు అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మూడవ వార్డులో నూతన బోరు మోటరు బిగించి ప్రజల నీటి సమస్యను తీర్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు ఉన్నారు.

## డంపింగ్ యార్డులు ఉంటే ప్రయోజనం ఏంటి?.. రోడ్లపైనే చెత్త కుప్పలు







-పారిశుధ్యంపై అధికారుల నిర్లక్ష్యం.. ప్రజారోగ్యానికి ముప్పు

-చెత్తతో నిండిన రహదారులు.. స్పందించని అధికారులు

-డంపింగ్ యార్డులు ఖాళీ.. రోడ్లే చెత్త నిల్వ కేంద్రాలు

-వెల్దుర్తి మండలంలో పారిశుధ్య నిర్వహణపై ప్రశ్నలు.. ప్రజారోగ్యంతో చెలగాటమా?

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై.12 (తెలంగాణ పత్రిక):

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం లక్షల రూపాయలతో డంపింగ్ యార్డులను నిర్మించినా, వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో అవి వినియోగంలో లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇంటింటి నుంచి సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డులకు తరలించాల్సిన పంచాయతీ సిబ్బంది, గ్రామ శివార్లు, ప్రధాన రహదారుల పక్కనే పడేస్తుండటంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల వెంట పేరుకుపోతున్న చెత్త కుప్పల నుంచి భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. వర్షాకాలం కావడంతో చెత్త కుళ్లిపోవడం, మురుగు నీరు చుట్టుపక్కల వ్యాపించడం వల్ల ఈగలు, దోమలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇదే మార్గాల్లో నిత్యం ప్రయాణించే విద్యార్థులు, రైతులు, మహిళలు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

డంపింగ్ యార్డులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించకుండా రోడ్లనే చెత్త నిల్వ కేంద్రాలుగా మార్చడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. స్వచ్ఛ గ్రామాల లక్ష్యాన్ని సాధించాల్సిన సమయంలో ఈ పరిస్థితి ప్రశ్నలు లేవనెత్తుతోంది.

అధికారులు సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు...

- డంపింగ్ యార్డులు ఉన్నా వినియోగంలోకి ఎందుకు తీసుకురావడం లేదు?
- రోడ్ల పక్కనే చెత్త వేయడానికి ఎవరి అనుమతి ఉంది?
- ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ పరిస్థితిపై పర్యవేక్షణ లేదా?
- చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు ఎప్పుడు?

మండలంలోని అన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డులను వెంటనే పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, రోడ్లపై చెత్త పారబోయడాన్ని పూర్తిగా నిలిపివేసి శాస్త్రీయ పద్ధతిలో ఘన వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై జిల్లా అధికారులు, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అక్కంపేట హామీలపై బీజేపీ ఫైర్

-బీఆర్ఎస్--కాంగ్రెస్ ప్రజలను మోసం చేశాయని విమర్శ

ఆత్మకూర్, జూలై 12 (తెలంగాణ పత్రిక):

మండలంలోని అక్కంపేట గ్రామానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అక్కంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడిన బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, గ్రామానికి రెవెన్యూ గ్రామ హోదా, జూనియర్ కళాశాల, పశువైద్యశాల, ప్రభుత్వ ఆస్పత్రి, ఇళ్ల నిర్మాణం, మోడల్ గ్రామంగా అభివృద్ధి వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం



పోరాడుతుందని, హామీలు అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే గతంలో ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి అమలు చేయని దళిత కుటుంబాన్ని సందర్శించి, ప్రభుత్వం ఏడాదిలోగా ఇల్లు నిర్మించకపోతే తానే సొంత ఖర్చుతో ఇల్లు నిర్మిస్తానని



ప్రకటించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి తోపాటు మాజీ అధ్యక్షులు సదానందం, ఎదులాపురం శ్రవణ్, ప్రదీప్ రెడ్డి, భయ్యా ఫైర్ ఆచార్య, పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం..



-గడల శ్రీనివాసరావును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన రాష్ట్ర కమిటీ

కొత్తగూడెం, జూలై 12 (తెలంగాణ పత్రిక):

కొత్తగూడెం పట్టణంలో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. సూపర్ బజార్ నుంచి విద్యానగర్ పంచాయతీలోని పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో జనసేన రాష్ట్ర కమిటీ కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గానికి గడల శ్రీనివాసరావును పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏకగ్రీవంగా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాము, రాష్ట్ర నాయకుడు శంకర్ గౌడ్, గడల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. గడల



శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను కొత్తగూడెం గడ్డపై పుట్టి పెరిగిన వ్యక్తినని, జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గతంలో ఆరోగ్య శిబిరాలు, ఉద్యోగ మేళాలు, తాగునీటి సౌకర్యాలు, రహదారులు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేశానన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల కష్టాలు, కన్నీటిని అర్థం చేసుకుని వారి సమస్యల పరిష్కారానికి 24 గంటలూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం పలువురు నాయకులు, యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత రెండేళ్లుగా రాజకీయంగా ఓపికతో ఎదురుచూసినట్లు తెలిపారు. ప్రజాసేవకు అంకితభావంతో, స్పష్టమైన సిద్ధాంతాలు కలిగిన పార్టీని ఎన్నుకోవాలనే ఉద్దేశంతోనే ఈ విరామం తీసుకున్నానని చెప్పారు. ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ సిద్ధాంతాలు తనను ఆకర్షించాయని, అందుకే జనసేనలో చేరి ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే రాజకీయ పార్టీ అని పేర్కొన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం, యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాత రాజకీయాలకు స్వస్తి పలికి కొత్త తరానికి నాయకత్వం అందించే దిశగా జనసేన ముందుకు సాగుతోందన్నారు. అనంతరం పలువురు నాయకులు బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తూ గత ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతి, లిక్కర్ కుంభకోణం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గంలో మొదటి నుంచి పార్టీ కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం నుంచే జనసేన జెండాను అసెంబ్లీలో ఎగురవేయడమే తమ లక్ష్యమని గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తూ కొత్త తరం రాజకీయాలకు నాంది పలుకుతామని నాయకులు స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాజన్న సిరిసిల్ల క్రీడాకారుల ప్రతిభ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 12, తెలంగాణ పత్రిక

తెలంగాణ 12వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026 ఆదివారం హైదరాబాద్‌లోని కొల్లూరులో ఉన్న గార్డియన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొని వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. విజేతలైన క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ కార్యదర్శి సారంగపాణి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారులు సాధించిన విజయాలపై జిల్లా క్రీడా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.



## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

-బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ




ఆత్మకూర్, జూలై 12 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రాజేందర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నేపథ్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యుల బాధను పంచుకున్నారు. బాధిత కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చల్లా ధర్మారెడ్డి హామీ ఇచ్చారు. రాజేందర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన నాయకులకు షోకాజ్ నోటీసులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 12




DISTRICT CONGRESS COMMITTEE
RAJANNA SIRCILLA
President

తెలంగాణ ప్రదేశ్ కమిటీ( పిసిసి ) ఇటీవల గంభీరావుపేట కాంగ్రెస్ మండల కమిటీని ఇటీవల అధికారికంగా ప్రకటించింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నర్మాల గ్రామానికి చెందిన నిమ్మల తిరుపతి గౌడ్ ను నియమించిన నేపథ్యంలో అధ్యక్ష ప్రకటన వెలువడిన మరుసటిరోజే మండలానికి చెందిన కొందరు నాయకులు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేయడం పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినట్లు జిల్లా కాంగ్రెస్ సమితి దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ స్పందిస్తూ, ఈ చర్య పార్టీ రాజ్యాంగం క్రమశిక్షణ నియమావళికి విరుద్ధంగా ప్రాథమికంగా భావిస్తున్నామని పార్టీ నిర్ణయాలను బహిరంగ వ్యతిరేకించడం వల్ల కార్యకర్తల్లో అయోమయం ఏర్పడటమే కాకుండా పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగే విధంగా ఉందని హెచ్చరించారు.మండల కాంగ్రెస్ నాయకులు గంగి స్వామి ఎలుక రాజు సయ్యద్ నుశ్రత్ హుళ్ల హుస్సేన్ ఓరుగంటి నర్సింలు గుండెల్లి రాజు లపై క్రమశిక్షణ చర్యల కింద షోకాజ్ నోటీస్ అందిస్తూ నోటీసులు అందుకున్న 48 గంటల్లోపు జిల్లా కాంగ్రెస్ కమిటీకి వివరణ ఇయ్యాలని సూచించారు. నిర్దేశిత గడువులో వివరణ అయ్యాక పోయిన రాజ్యాంగం ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పేర్కొన్నారు

## అజరుద్దీన్ ఇచ్చిన విందులో సీఎంతో పాల్గొన్న షబ్బీర్ అలీ



కామారెడ్డి , జూలై 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్‌లోని జూబ్లీ కన్వెన్షన్‌లో మంత్రి శ్రీ మొహమ్మద్ అజహరుద్దీన్ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ , మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి శ్రీ షబ్బీర్ అలీ వివరించారు.

# జగిత్యాల డీసీసీ ఉపాధ్యక్షుడిగా జెల్ల రవీందర్ నియామకం

**జగిత్యాల, జూలై 12 (తెలంగాణ పత్రిక):**



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో జగిత్యాల పట్టణం టి.ఆర్ నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జెల్ల రవీందర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధి బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

# గూడూరులో చిరుత పులి సంచారం

**అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ హెచ్చరిక**

**గూడూరు మండల ప్రతినిధి:- జూలై 12.(తెలంగాణ పత్రిక):-**




మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో గుర్తించిన పాదముద్రలు ప్రాథమికంగా చిరుతపులివేనని అటవీశాఖ అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్ ఆర్ ఓ) ప్రసాద్ రావు తెలిపారు. రైతులు అందించిన సమాచారం మేరకు, మండల కేంద్ర సమీపంలోని కోడి చెరువు ప్రాంతంలో శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఓ రైతు తన వ్యవసాయ క్షేత్రం వైపు వెళ్లాడు. ఈ క్రమంలో పక్కనే ఏపుగా పెరిగిన జీలుగా మొక్కలలో ఏదో శబ్దం చేస్తూ జంతువు కదిలినట్లు గమనించాడు. భయపడిన రైతు ఆదివారం ఉదయం మరికొందరు రైతులతో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లగా? ఓ జంతువు పాదముద్రలు చూసి ఫారెస్ట్ అధికారులమైన మాకు తెలియజేయడంతో, మా అటవీశాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి పాదముద్రలను పరిశీలించారు. అవి చిరుతపులికి చెందినవేనని ప్రాథమికంగా నిర్ధారించినట్లు అధికారులు తెలిపారు. సమీప గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా పొలాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిరుత కనిపించినా? అనుమానాస్పద కదలికలు గమనించినా? వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అటవీశాఖ సిబ్బందిఈ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు, గూడూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ) డి. ప్రసాద రావు వెల్లడించారు.

# సీనియర్ జర్నలిస్టు గజ్జల శ్రీను కుటుంబానికి ఆర్థిక చేయూత అందించాలి

**-బోయినపల్లి జర్నలిస్ట్ సంఘం విజ్ఞప్తి**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 12, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గజ్జల శ్రీను గుండెపోటుతో శనివారం ఆకస్మికంగా మృతి చెందడం జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. దశాబ్దాలుగా జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై నిరంతరం కలం తిప్పిన గజ్జల శ్రీను, నిరాడంబర జీవితాన్ని గడుపుతూ సమాజానికి సేవలందించారు. పేద కుటుంబానికి చెందిన ఆయన మృతితో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ నేపథ్యంలో సామాజిక సేవా దృక్పథం కలిగిన దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు మరియు ప్రజలు ముందుకు వచ్చి గజ్జల శ్రీను కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని బోయినపల్లి జర్నలిస్ట్ సంఘం విజ్ఞప్తి చేసింది. మానవతా దృక్పథంతో స్పందించి చేయూతనిస్తూ, దుఃఖంలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలని సంఘం కోరింది. గమనిక: ఆర్థిక సహాయం అందించదలచిన వారు బోయినపల్లి జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులను సంప్రదించవచ్చు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

**తానూర్: 12జూలై(తెలంగాణ పత్రిక)**



ప్రతి నిరుపేద కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిధులు తొ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తుందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం తానూర్ మండలంలోని మసల్గాతాండ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అలాగే హామ్ పథకం ద్వారా 140కోట్లతో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మండల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వనమంతా జనం..... వన దుర్గమ్మకు నీరాజనం



**-వన దుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం..**
**-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు**
**-మంజీరాలోపుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు**
**-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం**

**పాపన్నపేట, జూలై 12:(తెలంగాణ పత్రిక)**



ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గల గల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది.దఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు మరికొందరు భక్తులు తలానీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.



# కేసులతో సంబంధం లేకుండా ఉద్యమకారుల గుర్తింపు జరగాలి

**-ఈ నెల 17న అమరజ్యోతి వద్ద వినతిపత్రం సమర్పిస్తాం: మాదాసి సురేష్**

**ఆత్మకూర్, జూలై 12 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో కేసులనే ప్రామాణికంగా తీసుకోవద్దని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 17న హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారకం (అమరజ్యోతి) వద్ద తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల సమావేశంలో ఈ అంశంపై వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అనేక మంది ఉద్యమకారులపై కేసులు నమోదు కాకపోయినా వారు చేసిన త్యాగాలు తక్కువ కావని, కేసులు లేకపోవడాన్ని సాకుగా చూపి అసలైన ఉద్యమకారులకు అన్యాయం చేయవద్దని కోరారు. అలాగే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, రూ.25 వేల పెన్షన్, విద్యా--ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఆరోగ్య బీమా తదితర సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



సమావేశంలో డాక్టర్ సుధాకర్‌తో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ఏ ఒక్కరు ఓటు హక్కు కోల్పోవద్దు

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు**
**-అంకన్నగారి నాగరాజ్ గౌడ్**

**కామారెడ్డి , జూలై 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా బిబిపేటమండలంలోని మాందాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తన సర్ఎన్యూమరేషన్ ఫామ్ బిఎల్ఓకి స్వయంగా అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్ ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటికి ప్రజలకు సర్ ఎన్యూమరేషన్ ఫారాలు అందుతున్న విధానం తెలుసుకొని అర్హుడైన ప్రతి ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా సర్ ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా పూర్తి చేసి నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఓటర్లను ఆయన కోరారు.



ఓటరు జాబితాలో గల ప్రతి అర్హుడి పేరు, వివరాలు సక్రమంగాసక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. అలాగే గ్రామంలో సర్ కార్యక్రమం అమలవుతున్న తీరును డివిఓలు ఇంటింటికి వెళ్లి విధులను నిర్వహిస్తు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను కోరారు ఇంటింటికి వెళ్లి ప్రజలకు సర్ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న బి ఎల్ ఓల సేవలను ఆయన అభినందించారు. ప్రజలందరూ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించి, అవసరమైన వివరాలను సకాలంలో అందించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు నియోజకవర్గంలో అర్హులైనఅర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోల్పోకుండా సర్ ప్రక్రియ పై ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ జిల్లా అధికారులతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ సూచనలు చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో జిపిఓ లక్ష్మణ్, బి ఎల్ వోలు శ్రీనివాస్ రెడ్డి, స్వామి విజయ ,గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రోడ్డ రాజు, వార్డ్ సభ్యులు శివనూరి నర్సింలు, కాంగ్రెస్ నాయకులు కమ్మరి గంగారాములు, స్వామి,శ్రీనివాస్,రమేష్, శంకరయ్య,రాములు అశోక్,సిద్ధరాములు,చేపూరి లింగం, సదుగు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా పెరుగుతున్న వంటనూనెల ధరలు

**ఒత్తుకుంటున్నా సామాన్య కుటుంబాలు**

**కామారెడ్డి , జూలై 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)**

పండగల సీజన్ దగ్గరపడుతున్న తరుణంలో వంటింట్లో మరోసారి సెగ మొదలైంది. గత ఏడాది కాలంగా వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగి గృహిణుల బడ్జెట్‌ను కుదిపేస్తున్నాయి. ప్రధాన వంటనూనెల ధరలు సగటున 128 శాతం వరకు పెరిగినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ నివేదిక వెల్లడించింది. ప్రస్తుత ధరలు ఇలాజూలై 3వ తేదీ నాటికి రిటైల్ మార్కెట్‌లో ప్రధాన వంటనూనెల ధరలు ఈ విధంగా ఉన్నాయి.

పామాయిల్ : లీటర్ రూ.147.97
పల్లి నూనె : లీటర్ రూ.165
సన్‌ఫ్లవర్ ఆయిల్ : లీటర్ రూ.180

గత ఏడాదితో పోలిస్తే అన్ని రకాల వంటనూనెల ధరలు రూ.30 నుంచి రూ.50 వరకు పెరిగాయి. రిటైల్ వ్యాపారులు సైతం పండగల సీజన్‌లో డిమాండ్ పెరుగుతుందనే అంచనాతో నిల్వలను తగ్గించి, ధరలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా యుద్ధం కారణంగా



ప్రపంచవ్యాప్తంగా నౌకా రవాణా, బీమా ఖర్చులు భారీగా పెరిగాయి. ఒక దశలో డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.97 వరకు పడిపోవడం కూడా దిగుమతుల పై ప్రభావం చూపింది. ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలు తమ పామాయిల్ ఉత్పత్తిలో కొంత భాగాన్ని బయోఫ్యూయల్‌కు మళ్లిస్తున్నాయి. ఇండోనేషియా ఈ నెల 1వ తేదీ నుంచి పెట్రోల్, డీజిల్‌లో అధిక శాతం పామాయిల్ మిశ్రమాన్ని వినియోగించే విధానాన్ని అమలు చేయడం కూడా ధరలపై ఒత్తిడిని పెంచింది. ఈ పరిణామాలతో ముంబై రేవుకు దిగుమతయ్యే పామాయిల్ ధర 11 శాతం, సోయా ఆయిల్ 6 శాతం, సన్‌ఫ్లవర్ ఆయిల్ 20 శాతం పెరిగినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

# జిఎంపిఎస్ అమరుల యాది లో స్ఫూర్తి యాత్ర 8వ రోజు







-సుజాతనగర్ లో ముగింపు సభ.

-అమరుడు రాష్ట్ర గౌరవ సలహాదారులు కాసాని అయిలయ్య కు నివాళులర్పించిన యాత్ర బృందం.

-అమరుల త్యాగలు మరువలేనివి జిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి కిల్లె గోపాల్, ఉడుత రవీందర్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 12

30 సం,,లు జిఎంపిఎస్ ఉద్యమంలో భాగస్వాములైనటువంటి అమరుల త్యాగాలు పరవలేనివని యాత్ర ప్రారంభించిన జిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిల్లే గోపాల్, ఉడుత రవీందర్ లు అన్నారు. జూలై 4 న తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అమరుల యాది లో స్ఫూర్తి యాత్ర ను దొడ్డి కోమురయ్య స్తూపానికి పూలమాల వేసి యాత్రను ప్రారంభించడం జరిగింది. 8వ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో జిఎంపిఎస్ రాష్ట్ర గౌరవ సలహాదారులు కాసాని అయిలయ్య గారి చిత్రపటానికి యాత్ర బృందం పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది.అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన సభలో జిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిల్లే గోపాల్, ఉడుత రవీందర్ లు మాట్లాడుతూ, గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం ఏర్పాటై 30 సంవత్సరాలు అయినా సందర్భంగా గత 30 సంవత్సరాల నుండి ఈ సంఘంలో సేవలు అందించి అమరులైనటువంటి అమరవీరుల కుటుంబాలను కలిసి పరమర్శించడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమంలో ఎలుక పాత్ర పోషిస్తూ సైకిల్ యాత్ర, జీపు జాత నిర్వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడుల బయ్యారం నుంచి ఖమ్మం వరకు ప్రతి గ్రామం ప్రతి పల్లె తిరుగుతూ గొర్రె కాపుల చైతన్య పరుస్తూ వారి దగ్గర నుంచి జోల బట్టి డబ్బులు అడిగి సంఘాన్ని నడిపించడం జరిగింది, ఆనాడు జీవిత ముగింపు సందర్భంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ కార్యాలయానికి 15000 మందిని గొర్రె కాపులను కదిలించి కలెక్టర్ జెడి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన సందర్భంగా ఆ నాటు కలెక్టర్ ఐలయ్య బృందాన్ని పిలిచి డోక్రా గ్రూపులో తరహాలో జే ఎల్ జి గ్రూపులు ఏర్పాటు చేసి సుమారుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు కోట్ల రూపాయల గొర్రెల రుణాలు ఇచ్చిన చరిత్ర మన ప్రియతమ నాయకులు కాసాని అయిలయ్య,ది గొర్రె కాపరులని ఆనాడు ఉన్న పరిస్థితుల్లో మేతకు సందర్భంగా అరేయ్ ఒరే అనే భాషతో పిలిచే రోజులలో ఖబర్దార్ అని చెప్పి గొర్రెల మేకల సంఘం ఏర్పరిచి గొర్రె కాపర్లు ఆత్మగౌరవంతో బతికే విధంగాఆయన కృషి చేశారు గొర్రెలకు మేకలకు మేత భూములు కావాలని అనేక సమస్యల మీద ఆయన కొట్లాటమనేది జరిగింది అలాంటి నాయకుడికి ఘనమైన నివాళులర్పించాలని . ఐలయ్య సేవలను కొనియాడారు వారి ఇంటి దగ్గరే ముగింపు సభ నివసించాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని ఆయన అన్నారు కార్యక్రమంలో యాత్రలో ఉన్న జిఎంపిఎస్ రాష్ట్ర చల్ల మల్లయ్య,మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర నాయకులు పెంటయ్య, ఖమ్మం జిల్లా నాయకులు మామిళ్ల వెంకటేశ్వర్లు, చింతలచెరువు కోటేశ్వరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి తుషాకుల లింగయ్య, దొంతబోయిన నాగేశ్వరావు,సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు,సిఐటియు నాయకులు వీర్ల రమేష్,ఉపేందర్, గాయం తిరుపతిరావు, జిల్లా సహాయ కార్యదర్శి బచ్చలకూర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన లింగయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్రి మల్లికార్జున్, లిక్కి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి మౌన పోరాటం

-బస్సు ప్రయాణంలో పరిచయమే ప్రేమగా మారి? రెండేళ్లు సన్నిహితముగా ఉన్నా?

-70 లక్షల రూపాయల కట్నం వస్తుందనే, ప్రేయసిని పెండ్లికి నిరాకరించినట్లు బాధితూలు ఆరోపణ

-ఇంతకు ఇది నిజమా? అబద్దమా?

కొత్తగూడ మండల ప్రతినిధి:- జూలై 12.(తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని ముష్మి గ్రామంలో ప్రేమ జంట వివాదం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అన్నారం పెద్ద తండాకు చెందిన యువతి, హైదరాబాద్‌లో జిమ్నాస్టిక్ ట్రైనర్‌గా పనిచేస్తోంది. ఈమెకు, నేవీలో గార్డుగా పనిచేస్తున్న ముష్మి గ్రామానికి చెందిన యువకుడితో బస్సు ప్రయాణంలో పరిచయం ఏర్పడింది. ?ఈ పరిచయం కాస్తా ప్రేమగా మారి! గత రెండేళ్లుగా వారు సన్నిహితం గా ఉంటున్నారు. అయితే, యువతి పెళ్లి కోసం ఒత్తిడి చేయడంతో ప్రియుడి అసలు రంగు బయటపడింది. తనకు వేరే పెండ్లి సంబంధం కుదిరిందని, 70 లక్షల రూపాయల కట్నం వస్తుందని చెప్పి, ప్రేయసిని పెళ్లికి నిరాకరించినట్లు బాధితురాలు ఆరోపిస్తోంది?. ?దీంతో తనకు న్యాయం చేయాలంటూ సదరు యువతి ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరాటానికి దిగింది. ప్రస్తుతం ఈ వ్యవహారం స్థానికంగా సంచలనంగా మారింది. ఇంతకు ఇది నిజమా? అబద్ధమా? ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది?.

## పీసీఎల్-6లో పోటీ పడుతున్న మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ జట్టుకు బలరామ్ యాదవ్ అండ

-రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత..

క్రీడాకారులను ప్రోత్సహించడం సమాజ బాధ్యతన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బలరామ్ యాదవ్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జులై 12(తెలంగాణ పత్రిక)



హైదరాబాద్ ఉప్పల్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న పీసీఎల్–6 (ప్రిమియర్ క్రికెట్ లీగ్–6) టోర్నమెంట్‌లో పాల్గొంటున్న మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ క్రికెట్ జట్టుకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బలరామ్ యాదవ్ తన వంతు ప్రోత్సాహాన్ని అందించారు. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జట్టుకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా పానుగంటి గణేష్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు బలరామ్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్టుకు ఆయన అందిస్తున్న సహకారం సభ్యుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమను పెంపొందించే శక్తివంతమైన సాధనమని అన్నారు. సమాజంలో వివిధ రంగాల్లో పనిచేసే యువత క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చెప్పారు. గెలుపు--ఓటములకు అతీతంగా క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి మియాపూర్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని జట్టు సభ్యులకు సూచించారు. మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, తమ జట్టుకు బలరామ్ యాదవ్ అందించిన ఆర్థిక సహాయం ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నారు. క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్న ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

# బాన్సువాడ సందర్శించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ,జూలై 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబాన్సువాడ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి, ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ,కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బాన్సువాడగారు రవీందర్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్న ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీ విజయ్ భాస్కర్ గారు మరియు బాన్సువాడ డివిజన్ పోలీస్ అధికారులు, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు మొదటగా బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రికి వచ్చే రోగులు,రోగుల సహాయకుల మరియు ఆసుపత్రి వైద్యుల, సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన పోలీసు ఔట్‌పోస్ట్ ను, నియోజకవర్గంలోని వికలాంగులు సదరం క్యాంపు కొరకు కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లి రావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గమనించి నియోజకవర్గ వికలాంగులకోరకు శాశ్వత సదరం కేంద్రం ( ఆర్థోపెడిక్ఆర్థోపెడిక్ వికలాంగుల సదరం శిబిరంను ఏర్పాటు చేసి ప్రారంభించిన పోచారం బాన్సువాడ పట్టణ కేంద్రంలో 44 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం, బాన్సువాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ రాజేష్ చంద్ర తో కలిసి ప్రారంభోత్సవం చేసి బాన్సువాడ రూరల్ సీఐ తీరుపయ్య కి శుభాకాంక్షలు తెలిపారు ఎస్ డి ఎఫ్ నిధులు 15 లక్షలతో నిర్మించిన కొత్త బాన్సువాడ రజక సంఘం నూతన భవనాన్ని ప్రారంభించి సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు

# మట్వాడ గ్రామంలో కార్డన్ అండ్ చర్చ్ కార్యక్రమం

-అక్రమంగా తయారు చేస్తున్న నిషేధిత గుడంబాను, ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసు అధికారులు



గూడూరు మండల ప్రతినిధి:- జులై 12. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, డాక్టర్ శబరీష్ ఎస్పీ జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు, ఈ రోజు గూడూరు సీఐ, ఎస్సై, కొత్తగూడ ఎస్సైల ఆధ్వర్యంలో మట్వాడ గ్రామం లో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా తయారు చేస్తున్న నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ప్రజలకు గుడుంబా,గంజాయి తదితర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో, శాంతియుతంగా జీవిస్తూ చట్టాలను గౌరవించాలని, గూడూరు, కొత్తగూడ పోలీసలు అధికారులు విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి: సయ్యద్ వలి

హనుమకొండ, జూలై 12: (తెలంగాణ పత్రిక):



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ వలి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ నిరసనలో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, అక్రిడేషన్ ఉన్న వారికి బస్సు, రైల్వే పాసుల మంజూరు, సంక్షేమ నిధి పెంపు, అర్హులందరికీ అక్రిడేషన్ కార్డుల జారీ, ఉచిత బీమా వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. డిమాండ్లను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు టి.వి. రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ నాయకత్వంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

-జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

గూడూరు మండల ప్రతినిధి:- జూలై 12.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా, అధికారులందరూ క్షేత్రస్థాయి కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నందున కలెక్టర్ కార్యాలయం నందు అందుబాటులో ఉండరు. ప్రజల సౌకర్యార్థం ఈ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ప్రజావాణి దరఖాస్తుల తో కార్యాలయానికి రావద్దని, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కోరారు.

# మామిడి పర్శరాం కుటుంబానికి బియ్యం అందజేత

ఇల్లంతకుంట జూలై 12 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన మామిడి పర్శరాంఇటీవల గుండె పోటుతో మృతి చెందగా బత్తిని స్వామిగౌడ్ 50 కిలోల బియ్యం బస్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిల్లమీది పరశు రాం, ఏనుగుల లింగారెడ్డి, ఉత్కం పరశురాం, కత్తి వీరయ్య, చెర్ల శ్రీనివాస్, కొమ్ము కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేష్**

కామారెడ్డి జిల్లా 12 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతి బాలబాలికకు ఆల్బెండాజోల్ మాత్ర ఆరోగ్యవంతమైన బాల్యం, బలమైన భారతదేశం నులిపురుగుల వ్యాధి ప్రపంచవ్యాప్తంగా పిల్లల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రధాన ప్రజారోగ్య సమస్యలలో ఒకటి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పరిశుభ్రత లోపం, సురక్షితమైన తాగునీటి కొరత, బహిరంగ మలవిసర్జన, చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం వంటి కారణాల వల్ల పిల్లలు ఎక్కువగా నులిపురుగుల బారిన పడుతున్నారు. భారతదేశంలో లక్షలాది మంది పిల్లలు ఈ సమస్యతో బాధపడుతున్నారు. నులిపురుగులు శరీరానికి అవసరమైన పోషకాలను గ్రహించి పిల్లల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దీనిని నివారించేందుకు భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలికకు ఉచితంగా ఆల్బెండాజోల్ మాత్ర అందజేయబడుతుంది. 2026 సంవత్సరంలో జూలై 13న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించబడుతుంది. ఆ రోజు మాత్ర తీసుకోలేని వారికి జూలై 20నద్వారా ఆల్బెండాజోల్ మాత్ర అందజేయబడుతుంది. నులిపురుగులు మన పేగులలో నివసించే పరాన్నజీవులు. ఇవి మనం తినే ఆహారంలోని పోషకాలను తీసుకొని పిల్లల ఎదుగుదలను అడ్డుకుంటాయి. మన దేశంలో ప్రధానంగా కనిపించే నులిపురుగులు రకాలు - రౌండ్ వార్మ్ , హుక్ వార్మ్ , విప్ వార్మ్ ఈ పురుగులు పేగులలో నివసిస్తూ పిల్లల ఆరోగ్యాన్ని నెమ్మదిగా దెబ్బతీస్తాయి. నులిపురుగులు ఎలా వ్యాపిస్తాయి? నులిపురుగుల గుడ్లు మలంలో బయటకు వచ్చి నేలలో కలుస్తాయి. అక్కడి నుండి కలుషితమైన నీటి ద్వారా శుభ్రం చేయని కూరగాయలు, పండ్ల ద్వారా మురికి చేతుల ద్వారా గోర్ల ద్వారా చెప్పులు లేకుండా నడవడం ద్వారా బహిరంగ మలవిసర్జన వల్ల మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. నులిపురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు పిల్లల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత పోషకాహార లోపం బరువు తగ్గడం ఎదుగుదల మందగించడం శారీరక బలహీనత ఆకలి తగ్గడం కడుపునొప్పి వికారం విరేచనాలు చదువుపై ఏకాగ్రత తగ్గడం జ్ఞాపకశక్తి తగ్గడం పాఠశాల హాజరు తగ్గడం తరచూ అనారోగ్యానికి గురికావడం రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడుతాయి.



ఆల్బెండాజోల్ మాత్ర ఎందుకు? ఆల్బెండాజోల్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసిన సురక్షితమైన నులిపురుగుల నివారణ ఔషధం.
ఈ మాత్ర తీసుకోవడం వల్ల: పేగులలోని నులిపురుగులు నశిస్తాయి. పోషకాలు శరీరానికి బాగా అందుతాయి. రక్తహీనత తగ్గుతుంది. పిల్లల శారీరక ఎదుగుదల మెరుగుపడుతుంది. మానసిక వికాసం పెరుగుతుంది. చదువులో ఏకాగ్రత పెరుగుతుంది. ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఏర్పడుతుంది. నులిపురుగుల నివారణ. రక్తహీనత తగ్గించడం. పోషకాహార స్థితి మెరుగుపరచడం. పిల్లల ఎదుగుదల పెంపొందించడం. పాఠశాల హాజరు పెంచడం. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం.

ఎవరికి ఆల్బెండాజోల్ మాత్ర? ఈ కార్యక్రమంలోజిల్లా లోని 2,46,177మంది 1--19 సంవత్సరాల పిల్లలశీదరికి అంగన్వాడీ చిన్నారులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు గురుకుల, కస్తూర్బా, ఆశ్రమ పాఠశాలలు జూనియర్ కళాశాల విద్యార్థులు పాఠశాలకు వెళ్లని పిల్లలు అందరికీ మాత్రలు అందజేయబడతాయి.

మాత్ర ఎలా ఇవ్వబడుతుంది?
1--2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర ఆల్బెండాజోల్ మాత్రను పొడి చేసి ఇస్తారు. 2--19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర మాత్రను నమిలి మింగేలా ఇస్తారు. మాత్రలు శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు,అంగన్వాడీ కార్యకర్తలు, అధ్యాపకులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో అందజేయబడతాయి.

జూలై 13న పాఠశాలకు రాని పిల్లలు అంగన్వాడీకి రాని చిన్నారులు అనారోగ్యంతో మాత్ర తీసుకోలేని వారు ఇతర కారణాలతో గైర్హాజరైన వారు వీరందరికీ 20 జూలై 2026న నిర్వహించి తప్పనిసరిగా ఆల్బెండాజోల్ మాత్ర అందజేస్తారు. నులిపురుగుల నివారణలో పరిశుభ్రత ప్రాముఖ్యత- ఆల్బెండాజోల్ మాత్రతో పాటు మంచి పరిశుభ్రత అలవాట్లు కూడా అవసరం. ప్రతి కుటుంబం: భోజనం ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలి. మరుగుదొడ్డి ఉపయోగించిన తరువాత చేతులు శుభ్రం చేసుకోవాలి. గోర్లు చిన్నగా ఉంచుకోవాలి. చెప్పులు ధరించాలి. మరుగుదొడ్డినే ఉపయోగించాలి. బహిరంగ మలవిసర్జన చేయకూడదు.పరిశుభ్రమైన తాగునీరు ఉపయోగించాలి. పండ్లు, కూరగాయలు శుభ్రంగా కడిగి తినాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. శాఖల సమన్వయం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్య ఢ ఆరోగ్య శాఖ విద్యాశాఖ మహిళా ,శిశు సంక్షేమ శాఖ పంచాయతీ రాజ్ శాఖ అంగన్వాడీ కార్యకర్తలుఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు గ్రామపంచాయతీలు ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులు అందరూ కీలక పాత్ర పోషిస్తారు. మీ పిల్లల ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.జూలై 13, 2026న మీ పిల్లలు ఆల్బెండాజోల్ మాత్ర తప్పనిసరిగా తీసుకునేలా చూడండి. ఆ రోజు తీసుకోలేకపోతే జూలై 20లో తప్పకుండా మాత్ర తీసుకునేలా సహకరించండి. ఆల్బెండాజోల్ మాత్ర పూర్తిగా ఉచితం, సురక్షితం ప్రభావవంతమైనది. ఆరోగ్యవంతమైన బాల్యం దేశాభివృద్ధికి పునాది. నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లల ఆరోగ్యం, విద్య, పోషకాహారం మరియు భవిష్యత్తును కాపాడవచ్చు. ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త మరియు ప్రజాప్రతినిధి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలి. ప్రతి బాలబాలికకు ఆల్బెండాజోల్ మాత్ర -- ఆరోగ్యవంతమైన తెలంగాణ, అభివృద్ధి చెందిన భారతదేశం. నులిపురుగులను నిర్మూలిద్దాం -- పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం. ఆల్బెండాజోల్ మాత్ర తీసుకుందాం -- ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం. పరిశుభ్రత పాటిద్దాం -- నులిపురుగులను దూరం చేద్దాం.జూలై 13 -- నులిపురుగుల నిర్మూలన దినోత్సవం. జూలై 20 -- మాప్-అప్ రౌండ్: ఒక్క అర్హులైన బాలబాలిక కూడా మిగలకూడదు. ఆరోగ్యవంతమైన పిల్లలు అభివృద్ధి చెందిన దేశానికి పునాది.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాల విడుదల

**-మేయర్ మూడ్ గణేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ..**

**-సీపీఐ నాయకులకు ఆహ్వాన పత్రికల అందజేత**

కొత్తగూడెం, తెలంగాణ పత్రిక, జూలై 12:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఈ నెల 18న నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు ఆదివారం సీపీఐ సుజాతనగర్ మండల పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకత్వానికి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మేయర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మూడ్ గణేష్ ఆవిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత, ఓటు



హక్కు ప్రదాత, సమానత్వ సమాజ నిర్మాణ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను ప్రజలందరి కార్యక్రమంగా భావించి, అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.దీనికి స్పందించిన సీపీఐ నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు, రక్షణ కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పార్టీ తరపున పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమ విజయవంతానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సుజాతనగర్ మండల కార్యదర్శి కోమారి వీర హనుమంతరావు, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు, భూక్య దసురు, తాళ్ల వెంకటేశ్వరరావు, ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్, కత్తి వెంకన్న, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు గుండేటి వెంకట రాములు, మరిపిటి రాములు, మరిపిటి మాధవరావు, మురిపిటి నాగేష్, గుండేటి గోపయ్య, గార్ల రాజు, మంద చంటి తదితరులు పాల్గొన్నారు.

# నేటి కలెక్టర్ ధర్నాతో జర్నలిస్ట్ ఫెడరేషన్ కు సంబంధం లేదు

**-27 న ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలి**

**-కామారెడ్డి జిల్లాటి డబ్ల్యు జె ఎఫ్ నేతల స్పష్టీకరణ**

కామారెడ్డి , జూలై 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

సోమవారంకామారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్నట్లు డాకూరి మోహన్ తదితరులు చేసిన ప్రకటన తప్పని ఆ ప్రకటనతో జర్నలిస్టు ఫెడరేషన్ కి ఎలాంటి సంబంధం లేదని కామారెడ్డి టీ డబ్ల్యు జె ఎఫ్.స్పష్టం చేశారు. జర్నలిస్ట్ ఫెడరేషన్ కు డాకూరి మోహన్, ప్రకటన చేసిన వ్యక్తులకు ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. కామారెడ్డి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కరుణాకర్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమాచారి నాయకులు విజయానందు కృష్ణమూర్తి ఆదివారం స్పష్టం చేశారు. దాకురి మోహన్ తదితరులు జర్నలిస్టు ఫెడరేషన్ పేరిట చేసిన ప్రకటనకు టి డిడబ్ల్యు ఎఫ్ కు



ఎలాంటి సంబంధం లేదని అధ్యక్ష కార్యదర్శులు స్పష్టం చేశారు. 27 నాటి చలో ఢిల్లీ కార్యక్రమానికి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పలు యూనియన్ లలో సభ్యులుగా ఉన్నవారు కూడా ఫెడరేషన్ పేరును వాడుకుంటున్నారని అధ్యక్ష కార్యదర్శులు స్పష్టం చేశారు.

# కామారెడ్డిజిల్లా పెరిక సంఘం అధ్యక్షుడిగా పిన్నం రామచంద్రం

కామారెడ్డి, జూలై 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పిన్నెం రామచంద్రం ఎంపిక చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ ప్రకటించారు. ఆదివారం నాడు నిజామాబాద్ జిల్లా పెరుక సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు విజయకుమార్. కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా దోమకొండ గ్రామానికి చెందిన రామచంద్రం ఎంపిక చేయగా. రాష్ట్ర పెరిక సంఘం ఉపాధ్యక్షుడిగా దోమకొండ గ్రామానికి చెందిన మర్రి శేఖర్ ను ఎంపిక చేస్తున్నట్లు ప్రకటించారు. వీరిని విజయకుమార్ ప్రమాణస్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

**-ఎస్సై బిట్ల పెర్సిస్**



ముధోల్: 12జూలై(తెలంగాణ పత్రిక)

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ చెప్పారు. ఆదివారం ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడా రు.విద్యార్థులు ప్రణాళిక చదువుకున్నట్లయితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు.విద్యార్థులు తమ ఇంటి వద్ద ఉన్నప్పుడు సెల్ ఫోన్ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల మీతోపాటు, తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్ప వద్దన్నారు. హాస్టల్లో విద్యార్థులు కలిసిమెలిసి స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. మైనర్ విద్యార్థులు మోటార్ సైకిల్ ను నడపవద్దన్నారు. పోలీసులు నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్నారని అన్నారు.అనంతరం హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో వసతిగృహ అధికారి ఫిరోజ్, సర్పంచ్ రామచందర్ రెడ్డి, ఉప సర్పంచ్ భూమన్న, నాయకులు ఉదయ్, వార్డు సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ముధోల్:జూలై12(తెలంగాణ పత్రిక ):

ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో అరుష్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ బందేల నరేష్ ఆయన మాట్లాడుతూ వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సకాలంలో వైద్య సేవలు అందించడంతో పెద్దలు సత్వరంగా కోలుకుంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు సైతం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లెడ కిష్టయ్య, మాజీ సర్పంచ్ అమృత మురళి గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి హిల్స్‌లో ట్రెక్కింగ్ లో విషాదం నెలకొంది

**-ట్రెక్కింగ్‌కు వెళ్లిన మహిళ గుండెపోటుతో మృతి**

తెలంగాణ పత్రిక జూలై 12 వికారాబాద్:

వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది.బంధువులతో కలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లిన ప్రియ (47) అనే మహిళ ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలింది. ఆమెను వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు సమీప ఆసుపత్రికి తరలించగా,అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ట్రెక్కింగ్‌కు ఆనందంగా వెళ్లిన ప్రియ అనూహ్యంగా మృతి చెందడంతో అక్కడ విషాద ఛాయలు అలుముకున్నాయి.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మనువాడ గ్రామంలో భక్తిశ్రద్ధలతో వనబోయిన కార్యక్రమం

**-సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక ప్రార్థనలు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 12, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మనువాడ గ్రామంలో ఆదివారం గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో వనబోయిన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సంప్రదాయాలకు అనుగుణంగా మహిళలు, రైతులు, యువకులు పాల్గొని గ్రామదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు



సాగు చేసిన పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భక్తులు ప్రార్థించారు. గ్రామంలో సుఖశాంతులు నెలకొని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని దేవతను వేడుకున్నారు. ఈ సందర్భంగా జనగాం రమణ మాట్లాడుతూ, రైతే దేశానికి వెన్నెముక అని, రైతులు ఆనందంగా ఉంటేనే గ్రామాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రతి రైతు శ్రమకు తగిన ఫలితం దక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు జనగాం లక్ష్మణ్తో పాటు గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పాల్గొని గ్రామదేవతకు మొక్కులు చెల్లించి, గ్రామ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# విద్యార్థుల కోసం .. రేకుల షెడ్డు నిర్మాణంతో ఆపన్నహస్తం

**-ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వర్షం అడ్డంకి లి...**
**-తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు రేకుల షెడ్డు**
**-రూ.పాతిక వేలతో వంటశాల వద్ద షెడ్డు నిర్మించిన వాసరి శివయ్య**
**-సహకారానికి గ్రామ పెద్దల ప్రశంసలు**

నంగునూరు, జూలై 12(తెలంగాణ పత్రిక):

"ప్రభుత్వ పాఠశాల కూడా మనదే" అనే సామాజిక బాధ్యతను చాటుతూ ఓ దాతృత్వ కుటుంబం చేసిన సేవ సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ లో ఆదర్శంగా నిలిచింది. గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వంట గది చిన్నగా ఉంది. దీంతో విద్యార్థులకు ఉండటంతో మధ్యాహ్న భోజనం కోసం ఆరుబయట వంట చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల వంట చేయడం ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా వర్షాకాలంలో వంట చేయడం కష్టంగా మారింది. విద్యార్థులకు భోజనం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షం కురిసినప్పుడు, గాలి వీచినప్పుడు వంట సరిగ్గా కుదరడం లేదు. దీంతో అన్నం సరిగ్గా ఉడకక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చాలాకాలంగా ఎదురవుతున్న ఈ



సమస్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ ద్వారా గుర్తించిన ఇదే పాఠశాలలో అయిదవ తరగతి (అప్పట్లో ఇది ప్రాథమిక పాఠశాల) వరకు చదివిన వాసరి యాదమల్లు వెంటనే హైదరాబాద్ లో సివిల్ ఇంజనీర్ అయిన తన అన్న వాసరి శివయ్యకు ఫోన్ చేసి విషయాన్ని వివరించారు. శివయ్య కూడా ఇదే పాఠశాలలో అయిదవ తరగతి చదివాడు. వెంటనే తాను చదివిన పాఠశాలకు సేవ చేయడం అదృష్టంగా భావించిన శివయ్య తండ్రి కీర్తిశేషులు వాసరి ఎల్లయ్య జ్ఞాపకార్థం స్వంత నిధులతో వంటశాల వద్ద రేకుల షెడ్డు నిర్మించడానికి రూ. పాతిక వేల ఆర్థిక సాయం చేశారు. ఈ డబ్బులతో ఆరు ఇనుప స్తంభాలు, ఎనిమిది పైపులు, ఆరు రేకులు, పాఠశాలకు అందించారు. వీటితో రేకుల షెడ్డును సుమారు 200 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు రోజుల్లో నిర్మించారు. దీంతో ఇకపై ఎండైనా, వానైనా వంట ప్రక్రియకు ఆటంకం లేకుండా విద్యార్థులకు సకాలంలో భోజనం అందించే అవకాశం ఏర్పడింది. రేకుల షెడ్డు నిర్మించి ఇచ్చిన వాసరి శివయ్య, ఇందుకు చొరవ తీసుకున్న వాసరి యాదమల్లును విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంత అవసరమో ఈ సేవ మరోసారి చాటిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. వాసరి శివయ్య చేసిన దాతృత్వానికి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి ఆయన కుటుంబాన్ని అభినందించారు. ఈ సేవా కార్యక్రమానికి సమన్వయం చేసి సహకరించిన గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్, వాసరి యాదమల్లుకు కూడా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. సమాజం ముందుకొస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# విమర్శల మాని పరిష్కారాలపై మాట్లాడాలి

**-ప్రకృతి విపత్తులపై రాజకీయాలు చేయడం సరికాదు**
**-టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు ఏఎంసీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి**
**-ప్రతిపక్ష నేతల వ్యాఖ్యలపై మండిపాటు**

నంగునూరు, జూలై 12(తెలంగాణ పత్రిక):

ప్రకృతి విపత్తుల వంటి సున్నితమైన అంశాలను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం బాధ్యతారాహిత్యమని టీపీసీసీ కార్యదర్శి నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం నంగునూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి విపత్తులు ప్రభుత్వ నియంత్రణలో ఉండవని, అయితే వాటి ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన సహాయక చర్యలు, ముందస్తు హెచ్చరికలు, పునరావాస కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.




బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లో విశ్వాసం పెంచేలా కాకుండా అయోమయాన్ని సృష్టించేలా ఉన్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సహజమే అయినప్పటికీ, ఆధారాలు లేని ఆరోపణలు చేయడం వల్ల ప్రజలు వాటిని విశ్వసించడం లేదని అన్నారు. ప్రకృతి విపత్తు ఏర్పడినపుడు రాజకీయ ఆరోపణలకు బదులుగా బాధితులకు ఎలా సహాయం చేయాలి, భవిష్యత్తులో నష్టాలను ఎలా తగ్గించాలి అనే అంశాలపై చర్చ జరగాలని యాదగిరి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే రాజకీయాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అచ్చిన సత్తయ్య, బాగు శ్రీకాంత్, పాలమాకుల పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ గంగుల రవి, నాయకులు తిరుపతి, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట కేజీబీవీలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**-అటెండర్, నైట్ వాచ్ ఉమెన్, వంట సహాయకురాలు పోస్టులు**
**-జూలై 16 వరకు దరఖాస్తులకు అవకాశం**

నంగునూరు, జూలై 12(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, అటెండర్, నైట్ వాచ్ ఉమెన్, వంట సహాయకురాలు పోస్టులకు ఒక్కో ఖాళీ ఉందని వెల్లడించారు. అటెండర్, నైట్ వాచ్



ఉమెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులు అయి ఉండాలని చెప్పారు. వంట సహాయకురాలు పోస్టుకు ఏడో తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తు దారులు 45 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మహిళలు అయి ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళలు అవసరమైన విద్యార్హతలు, వయస్సు, ఇతర సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ నెల 16వ తేదీ లోపు నర్మెట కేజీబీవీ ప్రత్యేకాధికారికి నేరుగా దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఈ పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు, ఎంపిక విధానం, ఇతర నిబంధనల కోసం కేజీబీవీ కార్యాలయాన్ని సంప్రదించాలని మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# కొండాపూర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, జులై 12 (తెలంగాణ పత్రిక)

మాదాపూర్, జూలై 12: కొండాపూర్‌లోని ప్రెస్టీజ్ ఐవీ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, కొత్తగూడ నుంచి గూగుల్ కార్యాలయానికి వెళ్లే రహదారిపై ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు మాదాపూర్ పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 30--35 సంవత్సరాలుగా అంచనా వేశారు.దపోలీసుల వివరాల ప్రకారం.. మృతుడు నీలం రంగు టీ-షర్ట్, నలుపు రంగు షార్ట్స్ ధరించి ఉండగా, నలుపు రంగు జుట్టు కలిగి ఉన్నాడు. ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి గుర్తింపు కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు లేదా అతని కుటుంబ సభ్యుల గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే మాదాపూర్ పోలీస్ స్టేషన్ (8712663109) లేదా స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి. కృష్ణ మోహన్ లి(8712663100)లికు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు..



# జిల్లాలోఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతుంది

**-ఇప్పటివరకు 42 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి**
**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



తెలంగాణ పత్రిక జూలై 12 నిర్మల్ జిల్లా ప్రతినిధి :


జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ఆదివారం భైంసా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం లోఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ ఫారములు అందివ్వడం జరిగిందని అన్నారు. ఎస్ఐఆర్ ఫారముల ప్రక్రియ స్వీకరణ కూడా కొనసాగుతుందని వివరించారు. తిరిగి తీసుకున్న ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 42 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు వివరించారు. జిల్లా పరిధి కిందికి వచ్చే 23 మండలాల్లో 7 లక్షల 55 వేల ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో ప్రక్రియ కాస్త నెమ్మదిగా ఉందని, భైంసా పట్టణానికి సంబంధించి నిన్నటి సాయంత్రం వరకు 20 శాతం ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ పూర్తిచేసినట్లు చెప్పారు. పట్టణ ప్రాంతాలను ప్రత్యేక జోన్లుగా విభజించి,మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు, బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్ల ద్వారా ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పై సమగ్రంగా అవగాహన కల్పించారు. పలువురు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ,వారి సందేహాలు నివృత్తి చేశారు. ప్రతి బిఎల్ఓ తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణకు సహకారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,మున్సిపల్ ఛైర్మన్ దత్తాత్రి,వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్,హార్టికల్చర్ అధికారి రమణ, తహసిల్దార్ శశిభూషణ్,ఎంపీడీవో నీరజ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,బిఎల్ఓ సూపర్వైజర్లు,బిఎల్ఓ లు ఇతర అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల భద్రతపై అజాగ్రత్త పనికిరాదు

**-క్షణకాలపు నిర్లక్ష్యం జీవితకాలపు విషాదానికి దారితీస్తుంది**
**-హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్**

తెలంగాణ పత్రిక జూలై 12 హైదరాబాద్:



క్షణకాలపు అజాగ్రత్త జీవితకాలపు ఆవేదనకు కారణమవుతుందని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.ఒక వైరల్ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వాహనం ఆపిన తర్వాత ఇంజిన్ రన్ అవుతుండగానే చిన్నారులను దానిపై ఒంటరిగా కూర్చోబెట్టడం లేదా వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. చిన్నారులకు బైక్‌పై కూర్చోవడం, యాక్సిలరేటర్ తిప్పడం సరదాగా అనిపించినా,అదే క్షణాల్లో ఊహించని ప్రమాదాలకు కారణమవుతుందని చెప్పారు. ఇలాంటి ప్రమాదాలను నివారించాలంటే తల్లిదండ్రులు కొన్ని ప్రాథమిక జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని సజ్జనార్ సూచించారు.వాహనం నిలిపిన వెంటనే ఇంజిన్‌ను ఆపి తాళం చెవిని తీసేయాలని,ఇంజిన్ ఆన్‌లో ఉన్న ద్విచక్ర వాహనంపై చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదలరాదని స్పష్టం చేశారు.అలాగే పిల్లల చేతులు యాక్సిలరేటర్‌కు అందే విధంగా వాహనం ముందు భాగంలో నిలబెట్టడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్నపాటి నిర్లక్ష్యం పిల్లల ఆనందాన్ని విషాదంగా మార్చే ప్రమాదం ఉందని పేర్కొన్న ఆయన, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేంద్ర ఎన్నికల సంఘానికి టిఆర్ఎస్ పార్టీ అధినేత కవిత లేఖ!



హైదరాబాద్:( జూలై - 12-తెలంగాణ పత్రిక)

తెలంగాణ రక్షణ సేన పార్టీ రిజిస్ట్రేషన్‌ను తక్షణమే ఆమోదించి, గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘా న్ని ఆపార్టీ అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత కోరారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ రక్షణ సేన ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, లేఖ రాశారు. పార్టీ రిజిస్ట్రే షన్ ను వ్యతిరేకిస్తూ వచ్చిన వెయ్యి అభ్యం తరాలను తమకు పంపాలని కోరారు. అభ్యంతరాల కాపీలు ఇవ్వకుండా సమాధా నం ఎలా చెప్పగల మని ప్రశ్నించారు. దేశంలో ఒకే రకమైన పేర్లతో వందలాది పార్టీలు ఉన్నప్పుడు.. తమ పార్టీ విషయం లోనే అభ్యంతరాలు వ్యక్తం చేయడం సరి కాదన్నారు. ప్రజాప్రాతి నిధ్య చట్టం, 1951 లోని సెక్షన్ 29ఏ కింద ప్రతిపాదిత తెలంగాణ రక్షణ సేన పార్టీ గుర్తిం పు దరఖాస్తును ఆమో దించి, నిష్పాక్షికమైన ఉత్తర్వులు జారీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం తొలుత కేటాయించిన పేరుతోనే 105 నియోజకవర్గంలో పార్టీ జెండాలు ఎగర వేశామని ఇప్పుడు పేరు మార్చమంటే అన్యాయమన్నారు. తెలంగాణలో ఒకే రకమైన పేరుతో పలు పార్టీలకు గుర్తింపు ఇచ్చారని, తెలంగాణ రక్షణ సేన పార్టీ పైనే అభ్యంతరాలు ఎందుకని వారు ప్రశ్నించారు.

# వాన దేవుడా కరుణించు తెలంగాణ పల్లెల్లో కప్ప తల్లి ఆటలు ప్రత్యేకమైన పూజలు

వర్షాకాలం ప్రారంభమై నెల రోజులకు పైగా గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వానలు పడకపోవడంతో తెలంగాణవ్యాప్తంగా రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. విత్తనాలు మొలకెత్తక, నాట్లు వేయలేక చేను గట్లపై నిలబడి మబ్బుల వైపు దీనంగా ఎదురుచూస్తున్నారు. ఈ కరవు పరిస్థితుల నుంచి గట్టెక్కించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురవాలని తెలంగాణ ప్రజలు సాంప్రదాయ పద్ధతుల్లో వరుణ దేవుణ్ణి వేడుకుంటున్నారు. అందులో భాగంగానే పల్లెపల్లెనా ప్రత్యేక పూజలు, సాంప్రదాయ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో వానలు పడాలని కోరుకుంటూ చిన్నపిల్లలు, మహిళలు ఒక కప్పను కర్రకు కట్టి లేదా చేటలో ఉంచి, దానికి పసుపు, కుంకుమలు పెట్టి ఇంటింటికీ తిరుగుతూ కప్పతల్లి ఆటలు ఆడుతున్నారు. "కప్ప తల్లికి నీళ్లు పోయండి.. కడుపు చల్లగా దీవించండి" అంటూ పాటలు పాడుతూ ఇళ్ల ముందు నీళ్లు చల్లించుకుంటున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో వాన దేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి రెండు కప్పలను పట్టుకొచ్చి, వాటికి పసుపు, కుంకుమలు రాసి, వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కప్పలకు పెండ్లిళ్లు జరిపిస్తున్నారు. కప్పలు బెకబెకలాడితే వానలు పడతాయనే నమ్మకంతో గ్రామస్తులంతా కలిసి ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనితో పాటు గ్రామ దేవతలైన మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ తల్లికి మహిళలు ఘటాలతో బోనాలు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వానలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని మొక్కుకుంటున్నారు. కొన్ని ప్రాంతాలలో ఆలయాల్లో వరుణ దేవుడికి అభిషేకాలు, వరుణ జపాలు, హోమాలు వంటి వరుణ ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తూ ప్రకృతి కరుణించాలని వేడుకుంటున్నారు. గ్రామస్తులంతా దేవుడికి నైవేద్యాలు సమర్పించి, వర్ష దేవుడు శాంతించి త్వరగా పలకరించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నారు.



# దేవాలయ అభివృద్ధిలో కాలనీవాసుల భాగస్వామ్యం అభినందనీయం : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





జూలై - 12-తెలంగాణ పత్రిక

ఆదివారం 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్ రెడ్డి నగర్ లోని శ్రీ మారుతి సాయి ఉమాసంగమేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై "దేవాలయ అభివృద్ధి భాగస్వామ్యులై ఆలయ అభివృద్ధికి విశాలాలు అందజేసిన దాతలను ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేవాలయ అభివృద్ధిలో కాలనీ వాసులతో పాటు భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ నా అభినందనలు. కాలనీ వాసులంతా ఒక్కతాటిపై ఉంటే అభివృద్ధి మరింత వేగవంతమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి. దుర్గా రెడ్డి, దేవాలయ చైర్మన్ పి. సుధాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు లక్ష్మణ్, కార్తీక్, కోటి రెడ్డి, భాను, క్రిష్ణ, వెంకటయ్య, అప్పల నాయుడు, మోహన్ రావు, శ్రీనివాస్, రామా రావు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకుల కిషోర్ చారి, పోతురాజు వెంకటేష్, చింతల మల్లేశం యాదవ్, రమణారెడ్డి, ఎండి. నసీరుద్దీన్, రాకేశ్ జాలిగం, బ్రిజేష్, నాగేష్, జయం చారి, కొత్త నర్సింహా రెడ్డి, వైద్యనాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం పాలనా వైఫల్యం వల్లే రాష్ట్రంపై 8లక్షల కోట్ల అప్పు భారం మోపారని ప్రభుత్వ విప్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

అద్దంకి ద యాక ర్ అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులు బ్యారేజీలు కూలిపోతుంటే నీళ్లు ఎత్తిపోయాల ని దీ=ూ నాయకులు మాట్లాడటం వారి అవివేకమని ఆరోపించారు. కేసీఆర్ ఒప్పుకుంటే ప్రత్యేక అసెంబ్లీ స మావేశాలు పెట్టి కాళేశ్వరంపైన చ ర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. దీ=ూ నాయ కులు ఓడిపోయారనే అస హ నంతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సీఎం కాళేశ్వరంపై స్పష్టమైన స మాచారం ఇస్తుంటే దీ=ూ నాయ కులు అబ ద్ధాలు పారిస్తున్నారని మండిపడ్డారు. క న్నెప ల్లిలో మీట నొక్కితే ఎల్లంప ల్లిలో నీళ్లు ఎలా వ చ్చి ప డ తాయని ప్రశ్నించారు. ఊర్లు కొట్టుకుపోతాయని తెలిసినా రాజకీయాల కోసం BRS నేతలు మాట్లాడటం సరికాదన్నారు. ఇకనైనా కాళేశ్వరంపై త ప్పుడు ప్రచారం మానుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు..

# ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ద్వారానే సకలజనుల సమస్యలకు పరిష్కారం

-తెలంగాణ సర్వజన ఫోరం ఆధ్వర్యంలో సుదీర్ఘ సమాలోచన చర్చ వేదిక

తెలంగాణ పత్రిక జూలై 12 ఖమ్మం:

దేశంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ద్వారానే సకలజనులు సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ సర్వజన ఫోరం(టీఎస్ డిఎఫ్)ఆధ్వర్యంలో సుదీర్ఘ సమాలోచన చర్చ వేదిక పేరుతో జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. తొలుత మహనీయులైన పలువురు నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు టిఎస్ డిఎఫ్ సమన్వయకర్త ఎం.సంగమేశ్వర రావు అధ్యక్షతన జరిగిన చర్చ వేదికలో మరో సమన్వయకర్త ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ మాట్లాడుతూ...ప్రస్తుత రాజకీయ స్థితిగతుల కారణంగా ప్రజల ఆకాంక్షలు ఫలితంగా సామాజిక అసమానతలు నిరుద్యోగం అవినీతి తాండవిస్తున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నైతిక విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. పూలే సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మన అందరి లక్ష్యాన్ని ఈ సుదీర్ఘ చర్చా వేదిక నిర్దేశిస్తుంది అన్నారు ఇంకో సమన్వయకర్త సూరి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో అంతకుముందు బహుజనుల బ్రతుకు పుస్తకాల ఎలాంటి చరిత్ర తో తెలిసిందే అన్నారు నేడు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ పరిస్థితిని గమనిస్తుంటే బహుజనులకు నిజంగానే స్వాతంత్ర్యం వచ్చిందా



అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు భానోత్ బద్రు నాయక్ మాట్లాడుతూ...సమాజంలో ఎటువంటి అసమానతలు లేకుండా సామాన్య ప్రజలందరి జీవితాలు మారాలంటే ఎవరి దామాషాను అనుసరించి,వారికి తగిన వాటాలు లభించాలని కోరుకునే వాళ్లందరూ ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరాన్ని అవశ్యకతను గుర్తించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర భాయ్,దళిత సంక్షేమ సంఘం నాయకులు నకిరికంటి సంజీవరావు,ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ కాసిం, నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు యలమందల జగదీష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీను,ఎస్సీ ఉపకులాల నాయకులు ఆంతోని సురేష్ తదితరులు ప్రసంగించగా..ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు కేశవ నాయక్,రాజేష్ నాయక్,కిషన్ నాయక్,కృష్ణా నాయక్,రవీంద్ర నాయక్,దశరథ నాయక్,రమేష్ నాయక్, నాగేశ్వరరావు నాయక్,అనిల్ నాయక్,వీరన్న నాయక్, బాబురావు నాయక్,రజక సంఘం నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు,వీరభద్రం కోటయ్య,ఎ ంగళ్ల సీతారాములు, బహుజన జేఏసీ నాయకులు వీరప్రసాద్, లక్ష్మణ్, కొమ్ము ప్రసాద్, వెంకటేశ్వర్లు, యోనా శేషయ్య, సేవలాల్ సేన నాయకులు రాంబాబు,నాయక్ నెహ్రూ నాయక్, బంజారా ఉద్యోగ సంఘం నాయకులు శోభన్ నాయక్,ఎల్ హెచ్ పిఎస్ న్యాయ సలహాదారులు వీరన్న నాయక్,వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు త్రివేణి, భవాని, జ్యోతి, కళావతి, లక్ష్మి,కల్పన, శ్రీదేవి,సుధా తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## రష్యా చమురు కొంటే 500 శాతం సుంకం.. అమెరికాలో బిల్లు సిద్ధం!



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలకు అమెరికా గట్టి హెచ్చరిక పంపే దిశగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం కొత్త ఆంక్షల బిల్లును తీసుకురానుంది. ట్రంప్ ప్రభుత్వంతో నలుగురు అమెరికా సెనెటర్లు ఇప్పటికే ఒప్పందానికి వచ్చినట్లు ప్రకటించారు. రష్యా యుద్ధానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. రష్యా నుంచి చమురు, సహజ వాయువు, యురేనియం, పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేసే దేశాలే లక్ష్యంగా చేసుకున్నారు. ఆయా దేశాల నుంచి అమెరికాకు వెళ్లే వస్తువులపై 500 శాతం వరకు సుంకం విధించే ప్రతిపాదనను బిల్లులో పొందుపర్చారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఎందుకంటే రష్యా నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ ఒకటి. గతంలోనూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ భారత్, చైనాలను ఉద్దేశించి హెచ్చరికలు చేశారు. రష్యా చమురు కొనుగోళ్లు కొనసాగిస్తే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. అయితే అమెరికా జాతీయ భద్రతకు అవసరమైతే ఏదైనా దేశానికి 180 రోజుల మినహాయింపు ఇచ్చే అవకాశం బిల్లులో ఉంచారు. ఈ బిల్లుకు అమెరికా సెనెట్‌లో ఇప్పటికే 84 మంది సభ్యులు మద్దతు ప్రకటించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యాపై మరింత ఒత్తిడి తీసుకురావడమే దీని లక్ష్యమని సెనెటర్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో ఈ బిల్లు ఆమోదం పొందితే భారత్ వంటి దేశాల ఇంధన దిగుమతులు, వాణిజ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఒక్క చుక్క మద్యం ముట్టకుండా భారత్ గర్వించేలా 'రమ్' సామ్రాజ్యాన్ని ఏలాడు!




భారతదేశంలో 'ఓల్డ్ మాంక్' రమ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కొన్ని తరాలుగా ఇది కేవలం ఒక పానీయంలా కాకుండా, స్నేహానికి, జ్ఞాపకాలకు ప్రతీకగా నిలిచిపోయింది. ఎలాంటి ఆర్భాటమైన ప్రకటనలు, సెలబ్రిటీ ప్రచారాలు లేకుండానే కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఈ కల్ట్ క్లాసిక్ బ్రాండ్ వెనుక ఆసక్తికరమైన, ఆశ్చర్యపరిచే నిజాలు ఉన్నాయి. ముఖ్యంగా, ఈ రమ్ సామ్రాజ్యాన్ని శిఖరాగ్రానికి చేర్చిన వ్యక్తి జీవితంలో ఒక్క చుక్క కూడా మద్యం ముట్టని వ్యక్తి కావడం ఈ కథలోని అసలైన విశేషం.

**-ఓల్డ్ మాంక్ పుట్టుక.. సృష్టికర్త ఎవరు?**

చాలామంది ఓల్డ్ మాంక్ సృష్టికర్త బ్రిగేడియర్ కపిల్ మోహన్ అని భావిస్తారు. కానీ, నిజానికి ఈ డార్క్ రమ్‌ను ప్రపంచానికి పరిచయం చేసింది ఆయన అన్నగారైన కల్నల్ వేద్ రతన్ మోహన్. 1954లో ఐరోపా పర్యటనకు వెళ్లిన ఆయన, అక్కడి బెనెడిక్టైన్ సన్యాసులు (వీశీఅఎం) ప్రత్యేక పద్ధతిలో తయారుచేసే లిక్కర్ల పట్ల ఆకర్షితులయ్యారు. వారి నైపుణ్యానికి, నిరాడంబరతకు నివాళిగా, ఓక్ చెక్క పీపాలలో ఏడేళ్ల పాటు నిల్వ ఉంచిన డార్క్ రమ్‌ను సృష్టించారు. ఆ సన్యాసుల స్ఫూర్తితోనే దీనికి 'ఓల్డ్ మాంక్' అని పేరు పెట్టారు. ఇక బాటిల్‌పై కనిపించే నవ్వు ముఖం, కంపెనీ పూర్వ యజమాని హెచ్.జి. మీకిన్‌ది అని చెబుతారు.

**-మద్యం ముట్టని సామ్రాట్.. కపిల్ మోహన్**

1973లో వేద్ రతన్ మోహన్ ఆకస్మికంగా మరణించడంతో, ఆయన తమ్ముడు, ఆర్మీ అధికారి అయిన బ్రిగేడియర్ కపిల్ మోహన్ 'మోహన్ మీకిన్ లిమిటెడ్' బాధ్యతలు స్వీకరించారు. భారత సైన్యంలో విశిష్ట సేవా మెడల్ అందుకున్న ఆయన, పూర్తి క్రమశిక్షణతో వ్యాపారంలోకి అడుగుపెట్టారు. ఆయన నాయకత్వంలోనే ఓల్డ్ మాంక్ దేశవ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగానూ ఖ్యాతి గడించింది. ఆశ్చర్యకరంగా, కపిల్ మోహన్ జీవితాంతం మద్యం ముట్టలేదు. ఆయన వ్యక్తిగతంగా టీ ప్రియుడు. ప్రకటనలు లేకుండానే అప్రతిహత విజయం కపిల్ మోహన్ అనుసరించిన వ్యాపార వ్యూహం ఇప్పటికీ కార్పొరేట్ ప్రపంచానికి ఒక పాఠం లాంటిది. ఆయన ఓల్డ్ మాంక్ కోసం ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేదు. ఉత్పత్తి నాణ్యతగా ఉంటే, దాని రుచే వినియోగదారులను ఆకర్షిస్తుందని, ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని ఆయన బలంగా నమ్మేవారు. 'మౌత్ టాక్' (ఒకరి నుంచి ఒకరికి తెలియడం) ద్వారానే ఈ బ్రాండ్ విజయవంతమైంది. ముఖ్యంగా, ఆర్మీ క్యాంటీన్ల ద్వారా సైనికులకు చేరువైన ఓల్డ్ మాంక్, వారి ద్వారా దేశంలోని ప్రతీ మూలకు పాకింది. ముఖ్యంగా యువతకు ఇది ఒక కల్ట్‌గా మారిపోయింది. ఒక ఎమోషన్.. ఒక లెగసీ 2000వ దశకంలో బకార్డీ వంటి విదేశీ బ్రాండ్ల పోటీ పెరిగినా, ఓల్డ్ మాంక్ తన స్థానాన్ని పదిలంగా కాపాడుకుంది. చాలా మంది భారతీయులకు ఇది కేవలం ఒక డ్రింక్ కాదు. అదొక ఎమోషన్. స్నేహితులతో గడిపిన క్షణాలు, కబుర్లు, పాత జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక మధురమైన అనుభూతి. మద్యం వ్యాపారాన్ని అత్యంత నైతిక విలువలతో నడిపిన కపిల్ మోహన్‌ను భారత ప్రభుత్వం 2010లో 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. ఆయన 2018లో కన్నుమూసేనాటికి, ఓల్డ్ మాంక్ బ్రాండ్‌ను అమెరికా, రష్యా, జపాన్ సహా 50కి పైగా దేశాలకు విస్తరింపజేశారు. ఒక ఉత్పత్తికి నాణ్యతే అసలైన ప్రచారం అని నిరూపించిన ఆయన, ఓల్డ్ మాంక్ రూపంలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

## జట్టుకు హర్షిత్- వరుణ్ చక్రవర్తి దూరం- వారి స్థానంలో ఆ ఇద్దర

ఇంటర్నెట్ డెస్క్:

వరుస పరాజయాలతో సతమతమవుతున్న భారత జట్టును గాయాల బెడద వెంటాడుతోంది. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో భాగంగా స్టార్ ప్లేయర్లు హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి గాయపడిన సంగతి తెలిసిందే. వారు రానున్న ఇంగ్లండ్‌తో వన్డే, జింబాబ్వేతో టీ20 సిరీస్‌లకు దూరమవ్వనున్నట్లు బీసీసీఐ ధ్రువీకరించింది. వారిద్దరి స్థానంలో ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్‌లను రీప్లేస్‌మెంట్‌గా ప్రకటించింది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20 సందర్భంగా హర్షిత్ రాణా కుడి తొడ వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి ఉందంటూ ఫిర్యాదు చేశాడు. అనంతరం నిర్వహించిన స్కానింగ్‌లో అతడికి కండరాల గాయం ఉన్నట్లు తేలింది. దీంతో ఇంగ్లండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు అతడిని దూరమయ్యాడు. అతడి స్థానంలో యువ పేసర్ ప్రిన్స్ యాదవ్‌కు అవకాశం లభించింది. ఐపీఎల్-2026లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున ఆకట్టుకున్న ప్రిన్స్, ఇటీవల ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లోనూ మెరుగైన బౌలింగ్‌తో సెలెక్టర్లను మెప్పించాడు. సిరీస్‌లో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవకపోయినా, అతడి ప్రదర్శన సెలక్టర్లను ఆకట్టుకుంది. కాగా మంగళవారం నుంచి



ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. మరోవైపు జులై 23 నుంచి జింబాబ్వేతో టీ20 సిరీస్‌కు భారత జట్టు సిద్ధమవుతోంది.

## వైభవ్‌ను అందుకే తప్పించాం-మౌనం వీడిన శ్రేయస్ అయ్యర్

ఇంటర్నెట్ డెస్క్:

ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ వైట్ వాష్ అయిన సంగతి తెలిసిందే. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, మిగిలిన నాలుగింట్లో భారత్ ఓటమిపాలైంది. అయితే ఐదో టీ20లో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని జట్టు నుంచి తప్పించడంపై చర్చ కొనసాగుతోంది. ఆడిన మూడు మ్యాచుల్లోనూ తక్కువ స్కోరుకే ఔట్ అవ్వడంతో జట్టు నుంచి తప్పించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో అతడికి ఇంకో అవకాశం ఇచ్చి ఉండాల్సిందంటూ మాజీ క్రికెటర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీని తప్పించడంపై భారత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పందించాడు.పిచ్ పరిస్థితులకు అనువైన అత్యుత్తమ కాంబినేషన్‌ను ఎంచుకోవాలని నిర్ణయించాం. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్‌కు కుడిచేతి వాటం బ్యాటర్ అవసరమని భావించాం. అందుకే సంజు శాంసన్‌ను తిరిగి జట్టులోకి తీసుకున్నాం. వైభవ్ సూర్యవంశీని జట్టు నుంచి తప్పించడానికి అతడి ఫామ్ కారణం కాదు. సోషల్ మీడియాలో అనవసరమైన ప్రచారాలు చేయకండి. సంజు శాంసన్ అద్భుతమైన బ్యాటర్. ఎన్నో సిరీస్‌లను ఒంటిచేత్తో గెలిపించాడు. అందుకే ఈ మ్యాచ్‌కు అతడే సరైన ఎంపికగా భావించాం' అని శ్రేయస్ పేర్కొన్నాడు.




**-మా ఓటమికి కారణం అదే..**

ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోవడంపై శ్రేయస్ స్పందించాడు. 'ఒక వేదిక నుంచి మరో వేదికకు మారుతూ ఆడాల్సి వచ్చింది. మైదానాల పరిమాణం, పరిస్థితులకు అనుగుణంగా మేము ఆశించినంత వేగంగా అలవాటు పడలేకపోయాం. అదే సమయంలో ప్రత్యర్థి జట్టు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. మూడు విభాగాల్లోనూ మాపై పూర్తి ఆధిపత్యం చెలాయి ంచింది. ఇవన్నీ కలిసి ఈ ఫలితానికి దారితీశాయి. విదేశీ పర్యటనకు వచ్చామంటే సిరీస్ సులభంగా గెలుస్తామనే ఆలోచన ఉంటే సరిపోదు. పరిస్థితులకు తగ్గట్టు మరింత కష్టపడాలి. ఒత్తిడిని ఎదుర్కొంటూ నేర్చుకోవడం నన్ను మరింత మెరుగైన ఆటగాడిగా, కెప్టెన్‌గా తీర్చిదిద్దుతుంది. విదేశీ పరిస్థితులకు తగ్గట్టు జట్టును సిద్ధం చేయడం, ఆటగాళ్ల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం మా ప్రధాన లక్ష్యం. అదే దిశగా ముందుకు సాగుతాం' అని అయ్యర్ స్పష్టం చేశాడు.

# స్పోర్ట్స్

## టీ20ల్లో వరుస ఓటములు- గంభీర్‌పై బీసీసీఐ అసంతృప్తి



ఇంటర్నెట్ డెస్క్:

ఇటీవల కాలంలో అభిమానులను టీమిండియా నిరాశ పరుస్తోంది. పసికూన ఐర్లాండ్‌తో టోర్నీలో ఓటమి తరువాత ఇంగ్లండ్‌తో టోర్నీలో కూడా దారుణ ఓటమిని ఎదుర్కొంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు ఇతర సభ్యులపై బీసీసీఐ అసంతృప్తితో ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మంగళవారం నుంచి ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమ్ మేనేజ్‌మెంట్‌పై ఒత్తిడి మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో గంభీర్ అసిస్టెంట్ టెన్ దస్కతే, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ తమ బాధ్యతల నుంచి తప్పుకోవాలని భావిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. బీసీసీఐతో కాంట్రాక్ట్ ముగిసిన తరువాత తప్పుకోవాలని అనుకుంటున్నట్టు సమాచారం. టీమ్‌తో కొనసాగే విషయంలో దస్కతే అంత సుముఖంగా లేదని తెలుస్తోంది. మోర్కెల్ కూడా సందిగ్ధంలోనే ఉన్నాడు. తనకున్న ప్రత్యామ్నాయాలపై ఆలోచిస్తున్నాడు. బీసీసీఐ కూడా ఈ విషయమై దృష్టిసారించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దస్కతే ఇప్పటికే ఒక ఐపీఎల్ ఫ్రాంఛైజీతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. 2024లో టీమిండియా కోచింగ్ బాధ్యతలు స్వీకరించాక గంభీర్ ఈ ఇద్దరినీ ఏరికోరి ఎంపిక చేసిన విషయం తెలిసిందే. టీమిండియా ఘోర ఓటముల నేపథ్యంలో ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కూడా తప్పుకోవాల్సి రావచ్చని సమాచారం. ఫీల్డింగ్ ప్రమాణాలు అంతకంతకూ పడిపోతున్న నేపథ్యంలో ఫీల్డింగ్ కోచ్‌పై బోర్డు అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం




## రష్మిక ఆసక్తికర పోస్ట్
## 'రణబాలి'పై అంచనాలు పెంచేసింది!



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న కొత్త చిత్రం 'రణబబాలి'. తాజాగా ఈ చిత్రం గురించి రష్మిక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు చూసిన ఆమె, తన ఉత్సాహాన్ని ఆపుకోలేక సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. రష్మిక చేసిన ఈ వ్యాఖ్యలతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగాయి. ఇందులో రణబాలిగా విజయ్, జయమ్మ పాత్రలో రష్మిక అలరించనున్నారు. ఎక్స్ వేదికగా రష్మిక స్పందిస్తూ.. "ఈ విషయం నేను మీతో పంచుకోవచ్చో లేదో తెలియదు. గతంలో చాలాసార్లు జరిగినట్లు దీన్ని డిలీట్ చేయమని అడగరని ఆశిస్తున్నా. కానీ, ఈ కుర్రాళ్లు చాలా బీభత్సం చేస్తున్నారు. ఆ సీన్లు అద్భుతం. నేను కంట్రోల్ చేసుకోలేకపోయా. దీన్ని పెద్ద తెరపై చూడటానికి అస్సలు ఆగలేకపోతున్నా" అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో విజయ్ దేవరకొండతో పాటు దర్శకుడు రాహుల్ సంకృత్యాన్‌ను కూడా ఆమె ట్యాగ్ చేశారు. పీరియాడిక్ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న రణబాలి చిత్రానికి రాహుల్ సాంకృత్యన్ దర్శకుడు. రియల్ లైఫ్ జోడీ విజయ్, రష్మిక ఈ సినిమాలోనూ జంటగా నటిస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించాయి.

## టాలీవుడ్‌లో సమంత కొత్త చరిత్ర..
## 100 కోట్ల క్లబ్‌లో 'మా ఇంటి బంగారం'

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు నటించిన 'మా ఇంటి బంగారం' తెలుగు చిత్ర పరిశ్రమలో సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన 24 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను అధిగమించి, టాలీవుడ్‌లో ఈ మైలురాయిని చేరుకున్న తొలి లేడీ ఓరియెంటెడ్ చిత్రంగా అరుదైన రికార్డును నెలకొల్పింది. ఈ చారిత్రాత్మక విజయంతో సమంత తన స్టార్‌డమ్‌ను, మార్కెట్ స్టామినాను మరోసారి బలంగా నిరూపించుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ చరిత్రలో ఒక కథానాయిక ప్రధాన పాత్ర పోషించిన సినిమా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరడం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఈ ఘనత కేవలం అగ్ర హీరోల చిత్రాలకే పరిమితం కాగా, సమంత ఆ ముద్రను చెరిపివేశారు. తన అద్భుతమైన నటనతో, బాక్సాఫీస్ వద్ద తనకున్న బలమైన పట్టుతో ఒక సినిమాను ఏ స్థాయికి తీసుకెళ్లగలరో ఆమె నిరూపించారు. ఈ విజయం సమంత కెరీర్‌లోనే కాకుండా, తెలుగు సినిమా చరిత్రలోనే ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోనుంది. ఈ చిత్రానికి ప్రతిభావంతురాలైన నందిని రెడ్డి దర్శకత్వం వహించారు. గతంలో సమంత, నందిని రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన "ఓ బేబీ" చిత్రం ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు "మా ఇంటి బంగారం"తో ఈ విజయవంతమైన జోడీ మరోసారి తమ మ్యాజిక్‌ను పునరావృతం చేసింది. సమంత తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించడం మరో విశేషం. నిర్మాతగా ఆమె తొలి ప్రయత్నమే ఇంతటి భారీ విజయాన్ని అందుకోవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రముఖ దర్శక ద్వయం రాజ్ నిడిమోరు ఈ చిత్రానికి క్రియేటర్‌గా వ్యవహరించగా, సంతోష్ నారాయణన్ అందించిన సంగీతం సినిమా విజయంలో కీలక పాత్ర పోషించింది. విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోయిన "మా ఇంటి బంగారం", ప్రేక్షకుల మద్దతుతో నిలకడగా వసూళ్లు రాబట్టింది. ఈ విజయం భవిష్యత్తులో రాబోయే మహిళా-ప్రధాన చిత్రాలకు ఒక స్ఫూర్తిగా నిలవడమే కాకుండా, వాటిపై అంచనాలను భారీగా పెంచేసింది. ఇకపై ఇలాంటి కథాంశాలతో వచ్చే చిత్రాలు విజయం సాధించాలంటే, "మా ఇంటి బంగారం" సృష్టించిన బెంచ్‌మార్క్‌ను అందుకోవాల్సిన సవాలు ముందుంది. ఈ చారిత్రాత్మక విజయంతో సమంత టాలీవుడ్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.





## రెండు రోజుల్లో రికార్డు వసూళు
## దూసుకుపోతున్న అఖిల్ 'లెనిన్'

అక్కినేని అఖిల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 37.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రక టించింది. థియేటర్లలో అఖిల్ ఊరమాస్ నటనకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తో ంది.మంచి మౌత్ టాక్ రావడంతో సినిమా వసూళ్లు రోజురోజుకు పెరుగుతున్నాయి. "ప్రేక్షకుల మౌత్ టాక్ అద్భుతంగా పనిచేస్తోంది. రెండు రోజు ల్లోనే ప్రపంచవ్యాప్తంగా 37.2 కోట్ల గ్రాస్ సాధించి 'లెనిన్' దూసుకుపోతోంది" అంటూ నిర్మాణ సంస్థ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. చాలా కాలంగా సరైన కమర్షియల్ హిట్ కోసం ఎదురు చూస్తున్న అఖిల్‌కు ఈ సినిమా రూపంలో అది లభించడంతో అక్కినేని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఇందులో అఖిల్ సరసన భా గ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. సితార ఎంట ర్‌టైన్‌మెం ట్స్‌తో పాటు అన్నపూర్ణ స్టూడియోస్, మనం ఎంటం ప్రైజెస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిం చాయి. ఎస్ఎస్ తమన్ అందించిన నేపథ్య సంగీతం సిని మాకు ప్రధాన బలంగా నిలిచిందని ప్రేక్షకులు చెబు తున్నారు. వీకెండ్ ముగిసే నాటికి ఈ వసూళ్లు మరి ంత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు అం చనా వేస్తున్నారు.

## ఎస్. జానకి మృతితో మళ్లీ తెరపైకి- పద్మభూషణ్‌ను గానకోకిల ఎందుకు వద్దన్నారంటే ?



భారత సినీ సంగీత ప్రపంచంలో తన గానంతో ఆరు దశాబ్దాల పాటు చెరగని ముద్ర వేసిన గానకోకిల ఎస్. జానకి (88) ఇకలేరన్న వార్త సంగీతాభిమానులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఆమె మధుర గీతాలను స్మరించుకుంటూ కోట్లాది మంది నివాళులు అర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె ఆత్మగౌరవానికి, కళ పట్ల ఆమెకున్న నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన ఒక ముఖ్యమైన సంఘటనను అభిమానులు, విశ్లేషకులు గుర్తు చేసుకుంటున్నారు. అదే 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్'ను ఆమె సున్నితంగా తిరస్కరించడం. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలు ఆమె వ్యక్తిత్వాన్ని మరోసారి ఆవిష్కరిస్తున్నాయి. అభిమానుల ప్రేమే గొప్ప పురస్కారం 2013లో, నాటి యూపీఏ ప్రభుత్వం ఎస్. జానకిని పద్మభూషణ్ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ వార్త వెలువడగానే ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. అయితే, ఆ సమయంలో కేరళలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన జానకి, ఈ పురస్కారాన్ని స్వీకరించబోనని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. "గత 55 ఏళ్లుగా పాడుతున్నాను. నా అభిమానులు నా పాటలను ఎంతగానో ఆదరించారు. వారి ప్రేమ కంటే నాకు పెద్ద పురస్కారం లేదు. ప్రభుత్వం నన్ను గుర్తించినందుకు సంతోషం. కానీ, ఈ అవార్డును నేను స్వీకరించడం లేదు" అని ఆమె మీడియాకు స్పష్టం చేశారు. ప్రభుత్వం తప్పు చేసిందని తాను భావించడం లేదని, వారిపై తనకు ఎలాంటి అసంతృప్తి లేదని కూడా ఆమె వివరించారు.తిరస్కరణ వెనుక అసలు కారణం ఇదే! అభిమానుల ఆదరణే కారణమని తొలుత చెప్పినప్పటికీ, ఈ తిరస్కరణ వెనుక బలమైన కారణం ఉందని తర్వాత స్పష్టమైంది. మరో ఇంటర్వ్యూలో ఆమె తన ఆవేదనను నిర్మొహమాటంగా వెల్లడించారు. ముఖ్యంగా, దక్షిణ భారత కళాకారుల పట్ల కేంద్ర ప్రభుత్వాలు చూపిస్తున్న నిర్లక్ష్యం, గుర్తింపులో జరుగుతున్న తీవ్ర జాప్యంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. "నాకు 80 ఏళ్లు వస్తున్నాయి. ఇన్నేళ్ల సుదీర్ఘ ప్రస్థానం తర్వాత ఇప్పుడు ఈ పురస్కారం ప్రకటించారు. ఇది చాలా ఆలస్యంగా వచ్చిన గౌరవం. ఉత్తరాది కళాకారులకు తక్కువ వయసులోనే పెద్ద పురస్కారాలు లభిస్తున్నాయి, కానీ దక్షిణాది వారిని గుర్తించడానికి చాలా సమయం తీసుకుంటున్నారు. ఈ ఆలస్యమైన గౌరవాన్ని స్వీకరించాలని నా మనస్సాక్షి అంగీకరించడం లేదు" అని ఆమె పేర్కొన్నారు. ఆ సమయంలో జానకి భారతరత్నకు అర్హురాలని, అందుకే పద్మభూషణ్‌ను వద్దన్నారని కొన్ని కథనాలు కూడా ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ వ్యాఖ్యలను ఆమె అధికారికంగా ఎప్పుడూ ధ్రువీకరించలేదు. కేవలం పురస్కారం ఆలస్యం కావడమే తన నిరాకరణకు ప్రధాన కారణమని ఆమె స్పష్టం చేశారు. కుటుంబ సభ్యుల మద్దతు జానకి గారి నిర్ణయాన్ని ఆమె కుమారుడు మురళీకృష్ణ కూడా పూర్తిగా సమర్థించారు. ఈ పురస్కారం తన తల్లికి ఎప్పుడో 20, 25 ఏళ్ల క్రితమే రావాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, పురస్కారానికి ఎంపిక చేసిన విషయాన్ని ప్రకటనకు ముందు కనీసం తమ కుటుంబానికి తెలియజేయలేదని, మీడియా ద్వారానే తెలిసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత ఆలస్యంగా వచ్చిన గౌరవాన్ని వద్దనుకోవాలన్నది అమ్మ తీసుకున్న ఆత్మగౌరవంతో కూడిన నిర్ణయమని ఆయన వివరించారు. మొత్తం మీద పద్మభూషణ్ తిరస్కరణ ఘటన ఎస్. జానకి సంగీత ప్రతిభకు మాత్రమే కాదు, ఆమె ఉన్నతమైన వ్యక్తిత్వానికి, కళాకారుల ఆత్మగౌరవం పట్ల ఆమెకున్న నిబద్ధతకు నిలువుటద్దంగా నిలిచింది. కేవలం గాయనిగానే కాకుండా తన విలువల విషయంలో ఎక్కడా రాజీపడని ఒక గొప్ప స్ఫూర్తిప్రదాతగా ఆమె ఎప్పటికీ గుర్తుండిపోతారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143